RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



18 మే 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:300

# కోటి మంది మహిళలను

## కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ సంకల్పం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి








రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకు యూనిక్ నెంబర్ లేదా క్యూఆర్ కోడ్ కలిగిన ఒక గుర్తింపు కార్డు జారీ చేసే విధానం అమలులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఆరోగ్య, ఆర్థిక పరమైన వివరాలతో కూడిన డేటా బేస్ తయారు చేసి అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని చెప్పారు.

వి హబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి "విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం"ను ప్రారంభించారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మహిళా సంఘాలతో కలిసి పనిచేయడానికి సంబంధించి వివిధ సంస్థలకు మధ్య కుదిరిన అవగాహనా ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి సమక్షంలో మార్చుకున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి. ఆర్థిక క్రమ శిక్షణతో ముందుకు వెళుతున్నారు. గడిచిన ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించింది.

తెలంగాణ, వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం సాధించాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. ఆ లక్ష్య సాధనలో భాగంగానే మహిళలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఒక్కో మహిళ నెలకు దాదాపు 5 వేల రూపాయల మేరకు ఆదా అయింది. ఆర్టీసీ కూడా లాభాల బాట పట్టింది.

ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం. 600 బస్సులను వెంటనే తీసుకుని నడిపించాలి. అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని కేటాయిస్తాం. రూ. 500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించాం. పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించాం. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం.

ఆడపడుచులకు పెట్రోల్ బంకులు పెట్టుకునే అవకాశం కల్పిస్తున్నాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నాం. ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీలున్న హైటెక్ సిటీ దగ్గరలో మూడున్నర ఎకరాల స్థలంలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించాం.

ఇలా ప్రతి చోటా, ప్రతి సందర్భంలోనూ మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. మహిళా శక్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం. గతేడాది 20 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తే ఒక్క రూపాయి కూడా ఎగవేయకుండా ఎంతో ఆర్థిక క్రమశిక్షణతో తిరిగి చెల్లించారు.

స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు ఇస్తున్న గుర్తింపు కార్డు స్థానంలో ఒక యూనిక్ ఐడీ కార్డు జారీ చేయడానికి ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టాలి. ముఖ్యంగా మహిళలకు అవసరమైన హెల్త్ చెకప్ చేయించడం, హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయించడం, ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత సహాయం అందించడం కాదు. వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా సహాయం అందించవచ్చు.

పట్టణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున సభ్యులను మహిళా సంఘాల్లో చేర్పించాల్సిన అవసరం ఉంది. ఆడబిడ్డలు వ్యాపారాల్లో నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా నిలబడుతాయి. 1967 లో చైనాతో, 1971 లో పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సందర్భంగా ఇందిరా గాంధీ గారు మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. మహిళా శక్తి అండగా ఉంటే దేశం అభివృద్ధి పథం వైపు నడుస్తుంది" అని సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి , ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ రెడ్డి , వీహబ్ ప్రతినిధులు, వివిధ సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్షాకాలం ముందు డ్రైనేజీ సమస్యలపై ముందస్తు ప్రణాళికలు: మంత్రి పొన్నం ప్రభాకర్




వార్తా 2 లో

## అంగరంగ వైభవంగా "తిరంగా యాత్ర"

వార్తా 2 లో









## దేశానికి తెలంగాణ రోల్ మోడల్



టిపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా

వార్తా 2 లో

ప్రజాబలం

18 మే 2025 ఆదివారం

# బ్రహ్మోస్ తో చైనాలో వణుకు

భారత సైన్యం ఇటీవల ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. తర్వాత పాకిస్థాన్ ప్రయోగించిన తుర్కియే డ్రోన్లు, చైనా లాంఛర్లను కూడా మన ఎస్-400 తునాతునకలు చేసింది. దీంతో పాకిస్థాన్ అమెరికాను శరణు కోరింది. ఇదే సమయంలో భారత సైనిక శక్తిని చూసిన డ్రాగన్ దేశం చైనా ఉలిక్కిపడింది. దీంతో మన సైనిక రహస్యాలు తెలుసుకునేందుకు దొడ్డిగారిన ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో భారత జలాల సమీపంలో చైనాకు చెందిన గూఢచారి నౌక 'డా యాంగ్ యీ హావ్' కదలికలు అనేక అనుమానాలకు తావిచ్చాయి. ఈ నౌక హైడ్రోగ్రాఫిక్ సర్వేల పేరుతో భారత నౌకాదళ కదలికలను, జలాంతర్గాముల రాకపోకలను నిశితంగా గమనిస్తోందని, చైనా-పాకిస్థాన్ రాజకీయ సహకారాన్ని సూచిస్తోందని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ నౌక కదలికలు భారత్‌కు సవాల్‌గా మారడమే కాకుండా, హిందూ మహాసముద్రంలో చైనా యొక్క వ్యూహాత్మక ఆసక్తులను కూడా బయటపెడుతున్నాయి.డా యాంగ్ యీ హావ్ ఒక భౌగోళిక, భౌతిక సర్వే నౌకగా చైనా పేర్కొన్నప్పటికీ, దీనిని భారత్‌తో సహా అనేక దేశాలు గూఢచార నౌకగా పరిగణిస్తున్నాయి. ఈ నౌక అధునాతన సెన్సర్లు, హైడ్రోగ్రాఫిక్ పరికరాలతో సముద్ర గర్భంలోని భౌగోళిక నిర్మాణాలను మ్యాప్ చేయగలదు, జలాంతర్గాముల కదలికలను గుర్తించగలదు. మిసైల్ పరీక్షల సమాచారాన్ని సేకరించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ నౌక భారత జలాల సమీపంలో మలక్కా జలసంధి నుండి శ్రీలంక దక్షిణం వైపు కదలడం గమనార్హం. ఈ కదలికలు భారత నౌకాదళం యొక్క ప్రతిస్పందన సామర్థ్యాన్ని, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి యుద్ధ నౌకల కదలికలను పసిగట్టే ప్రయత్నంగా భావిస్తున్నారు.చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ లో భాగమైన చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా నిర్మాణంలో ఉంది. ఈ ప్రాజెక్టుపై భారత్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఇది భారత సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తుందని భావిస్తోంది. సీపీఈసీ విజయవంతంగా అమలు కావాలంటే, పాకిస్థాన్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక బలం అవసరం, ఇది చైనాకు కీలకం. డా యాంగ్ యీ హావ్ కదలికలు ఈ ప్రాజెక్టు భద్రత కోసం సమాచార సేకరణలో భాగంగా ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నౌక సేకరించిన సమాచారం పాకిస్థాన్‌లోని జివానీ, గ్వాదర్ లేదా జిబౌటీ వంటి ప్రాంతాల్లో చైనా నిర్మించాలనుకుంటున్న సైనిక లాజిస్టిక్స్ బేస్‌కు ఉపయోగపడవచ్చు.ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత నౌకాదళం అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో అత్యంత అప్రమత్తంగా ఉంది. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో సమాయత్తమైన యుద్ధ నౌకలు, జలాంతర్గాములు మోహరించబడ్డాయి. ఈ సందర్భంలో చైనా గూఢచారి నౌక కదలికలు భారత నౌకాదళ కమ్యూనికేషన్‌లను అడ్డుకోవడానికి, జలాంతర్గాముల రాకపోకలను ట్రాక్ చేయడానికి ఉపయోగపడవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత నౌకాదళం ఈ కదలికలను నిశితంగా గమనిస్తూ, ఏదైనా దాడిని తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉంది.చైనా హిందూ మహాసముద్రంలో తన సైనిక, ఆర్థిక ప్రాబల్యాన్ని పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తోంది. డా యాంగ్ యీ హావ్ వంటి నౌకలు సముద్ర గర్భంలోని ఖనిజ వనరులను, సముద్ర జలాల స్వభావాన్ని అధ్యయనం చేస్తూ, చైనా నౌకాదళం జలాంతర్గామి యుద్ధ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సమాచారం సేకరిస్తున్నాయి. ఇవి భారత్‌తోపాటు ఇతర దేశాల సైనిక కదలికలను గమనించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆపరేషన్ సింధూర్‌పై భారత్‌కు వ్యతిరేకంగా , పాకిస్తాన్‌కు అనుకూలంగా తప్పుడు ప్రచారం చేశాయి టర్కీ , చైనా మీడియా సంస్థలు. అందుకే భారత్ కఠిన చర్యలు తీసుకుంది. పేర్లను మార్చేందుకు గతంలోనూ చైనా ప్రయత్నాలు చేసింది. 2017 నుంచి ఇప్పటికి నాలుగు సార్లు ఇలా కొన్ని ప్రాంతాల పేర్లు మార్చుతూ వచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగమే అంటూ మరోసారి స్పష్టం చేసిన కేంద్రం.. ఇలా భారత భూభాగాల పేర్లు, మ్యాప్‌లు మార్చే హక్కు చైనాకు లేదని కౌంటర్ ఇచ్చింది. అంతర్గత భద్రతపై సమావేశంలో చైనా గ్లోబల్ టైమ్స్‌పై కూడా నిషేధం విధించినట్టు అమిత్‌షా ప్రకటించారు.అధునాతన టెక్నాలజీని ఉపయోగించడం తోనే ఆపరేషన్ సింధూర్ విజయవంతమయ్యిందన్నారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. 10 శాటిలైట్ల సాయంతో ఆపరేషన్ సింధూర్ పూర్తి చేశారు. దీంతో ప్రపంచానికి భారత్ సత్తా తెలిసిందన్నారు అశ్విని వైష్ణవ్. యూపీ లోని జేవర్‌లో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. యూపీలో తొలి సెమీ కండక్టర్ యూనిట్ కాగా దేశంలో ఇది ఆరో యూనిట్ అని తెలిపారు.మరోవైపు భారత్ అమ్ముల పొది మరో అస్త్రం చేరింది. యాంటీ డ్రోన్ సిస్టమ్ భార్గవాస్త్రను విజయవంతంగా ప్రయోగించారు. ఒడిశా లోని గోపాలపురం తీరంలో ఈ ప్రయోగం జరిగింది. గాలి లోనే డ్రోన్లను ధ్వంసం చేసే వ్యవస్థను సోలార్ డిఫెన్స్ సిస్టమ్ తయారు చేసింది. మరోవైపు పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను భారత్ జామ్ చేసింది. 23 నిముషాల పాటు పాక్‌కు చైనా ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను జామ్ చేసింది.2024లో యువాన్ వాంగ్-6, జియాంగ్ యాంగ్ హాంగ్-03 వంటి ఇతర చైనా నౌకలు హిందూ మహాసముద్రంలో కదలికలను గమనిస్తే, చైనా ఈ వ్యూహం దీర్ఘకాలికమని స్పష్టమవుతుంది.చైనా గూఢచారి నౌక కదలికలు పాకిస్థాన్‌కు మద్దతుగా సంకేతాలను పంపేందుకు, భారత్ యొక్క సైనిక సన్నాహాలను ముందుగా గుర్తించేందుకు ఉద్దేశించినవిగా భావిస్తున్నారు. ముఖ్యంగా, కరాచీ లేదా గ్వాదర్ వంటి పాకిస్థాన్ యొక్క వ్యూహాత్మక ప్రాంతాలపై భారత్ దాడి చేసే అవకాశం ఉంటే, ఈ నౌక సేకరించిన సమాచారం పాకిస్థాన్‌కు హెచ్చరికగా ఉపయోగపడవచ్చు. ఇది చైనా-పాకిస్థాన్ సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే అంశంగా కనిపిస్తుంది. మరో వైపు పహల్గాంలో ఏప్రిల్ 22వ తేదీన జరిగిన దాడిలో ఉగ్రవాదులు 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీశారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ భారత్.. ఈ దాడి చేసింది పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులేనని గుర్తించింది. దీంతో అటు దౌత్యపరంగా ఇటు సైనిక పరంగా చర్యలు చేపట్టింది. ముఖ్యంగా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇక అప్పటి నుంచి పాకిస్థాన్‌కు నీళ్లు వెళ్లకుండా చేస్తోంది. అయితే ఈ ఒప్పందం రద్దు తర్వాత పాకిస్థాన్ మంత్రులంతా భారత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్ నీళ్లను ఆపేస్తే తామేమీ ఊరుకోమని, యుద్ధం చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ నదిపై నిర్మాణాన్ని అయినా బాంబులు పెట్టి పేల్చేస్తామని అన్నారు. పీపీపీ చైర్మన్ బిలావల్ భుట్టో ఏమన్నారంటే.. సింధు నదిలో పాకిస్థాన్ నీళ్లైనా పారాలి లేదా భారతీయుల రక్తమైనా పారాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విధంగా భారత్‌ను భయపెట్టే ప్రయత్నం చేశారు.

# వర్షాకాలం ముందు డ్రైనేజీ సమస్యలపై ముందస్తు ప్రణాళికలు: మంత్రి పొన్నం ప్రభాకర్

ట్రాఫిక్ ఇబ్బందుల నివారణకు ఫ్లైఓవర్, అండర్ పాస్ నిర్మాణాలు

జనాభా గణనతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

ఇంజినీరింగ్, శానిటేషన్, లైటింగ్, వ్యర్థ నిర్వహణపై సమీక్ష

హెచ్ఎంసీ అధికారుల పనితీరు మెరుగుపరచాలని ఆదేశాలు

జీహెచ్ఎంసీ యాప్ ద్వారా ప్రజలు సమస్యలు తెలియజేయాలని సూచన





హైదరాబాద్, మే 17: నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు కావాల్సిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై అధికారులతో కలిసి మంత్రి సమీక్షించారు.

నగరంలో వివిధ పథకాల ద్వారా మౌలిక వసతులు చేపట్టిన రోడ్లు, ఫ్లై ఓవర్, ముంపు నివారణకు చేస్తున్న ఎస్ ఎన్ డి పి, ఎస్ ఆర్ డి పి, హెచ్ సిటీ, వీధి లైట్లు, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ నిర్వహణ పై మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆర్.వి కర్ణన్, జోనల్ కమిషనర్లు, సి ఈ లు ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఆర్.డి.పి లో చేపట్టిన అసంపూర్తి పనులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఫలక్ నూమా ఆర్ ఒ బి పనులను జులై వరకు, శాస్త్రి పురం ఆర్ ఓ బి ఆగస్టు వరకు పూర్తి చేయాలని ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు. శిల్ప లే ఔట్ రెండో దశ పనులు పూర్తయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉందని ప్రాజెక్టు సి ఈ భాస్కర్ రెడ్డి మంత్రికి వివరించారు. హెచ్ సిటీ ద్వారా మంజూరైన పనులు యుద్ధ ప్రతిపాదన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. టెండర్ ప్రక్రియ అగ్రిమెంట్ పూర్తయిన వెంటనే పనులు చేపట్టాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. పూడిక తీత పనులు వెనువెంటనే చేపట్టి వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో వాటర్ లాగింగ్ పాయింట్ ల వద్ద నీటి నిలువ కుండా మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు ప్రధాన రోడ్డు మీద కాకుండా అంతర్గత రోడ్ల పైన కూడా నిలిచే అవకాశం ఉన్నందున అక్కడ కూడా మొబైల్ స్టాటిక్ బృందాలను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన కాలనీలో శానిటేషన్ పై దృష్టి సారించాలని, అవసరమైతే శానిటేషన్ వర్కర్ లను ఏర్పాటు చేయాలన్నారు.

జవహర్ నగర్ డంప్ యార్డ్ పై భారం పడుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ డంప్ యార్డు ఏర్పాటుకు స్థలాలు అవసరమని శానిటేషన్ అడిషనల్ కమీషనర్ మంత్రిని కోరగా రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ లకు ట్రిబుల్ ఆర్ కు స్థల సేకరణ చేస్తున్న నేపథ్యంలో డంప్ యార్డు కోసం స్థల సేకరణ కు చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖ ప్రత్యేకంగా పంపించిన తనకు తెలియజేస్తే ప్రభుత్వం ద్వారా కృషిచేస్తానన్నారు. చెత్త కనపడినా, వీధి లైట్లు వెలగ పోయిన బాధ్యుల పై చర్యలు తప్పవని ఈ విషయంలో బాధ్యత వ్యవహరించని వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్ట్రీట్ లైట్ వచ్చిన పిర్యాదులను పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు పరిష్కారంలో కొంత జాప్యం జరుగుతున్న దాని ఇక నుండి వీధి లైట్స్ పై వచ్చిన పిర్యాదులు రోజు వారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నటున్నట్లు అడిషనల్ కమిషనర్ మంత్రి కి వివరించారు. మధ్యాహ్నం పూట వీధి లైట్స్ వెలగ కుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కాంట్రాక్టర్ టెండర్ పూర్తయిన నందున వారి సబ్ కాంట్రాక్టర్ లకు రెండు నెలలు పొడిగించమని వీధి లైట్స్ , సామాగ్రి కొనుగోలుకు జోనల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చినట్లు కమిషనర్ ఆర్ వి కర్ణన్ మంత్రి కి వివరించారు.

ఎస్ ఎన్ డి పి మొదటి దశలో చేపట్టిన బాల పనులు 90 శాతం పూర్తికాగా ఈ పనులతో 150 కాలనీ ముంపు ప్రమాద నివారణ అయినట్లు డిప్యూటీ సి ఈ వివరించారు.

వర్ష కాలంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు చర్యకువతీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నగరంలో సుందరీ కరణ పనుల పూర్తి చేయాలని స్లమ్ ఏరియాలో కూడా అవసరమైన ప్రదేశాలలో చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రస్తుతం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్న ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, వీటి కోసం ప్రభుత్వం తరపున జీహెచ్ఎంసీకి అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని వెల్లడించారు. ఇంజనీరింగ్, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, వేస్ట్ మేనేజ్‌మెంట్ అంశాలపై సమీక్ష జరిపి తగిన మార్గదర్శకాలు జారీ చేశారు.

తెలంగాణ జనాభాలో సుమారు 30 శాతం మంది? హైదరాబాద్ నగరంలో నివసిస్తున్నందున, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి ఒక్కరికి సౌకర్యవంతమైన జీవనం కల్పించే దిశగా అధికారులు ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన సిబ్బందిని పెంచి, శానిటేషన్ కార్యకలాపాల్లో వేగం తీసుకురావాలని ఆదేశించారు.

ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాల మీద దృష్టి పెట్టి, సన్న బియ్యం పంపిణీ, ప్రతి ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.

హైదరాబాద్ నగరంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. జీహెచ్ఎంసీ అధికారుల పనితీరు మెరుగుపరచాలని, ప్రతి సమస్యను సమయోచితంగా పరిష్కరించేలా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే జీహెచ్ఎంసీ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం హైదరాబాద్‌ను పారిశుధ్యం, మౌలిక సదుపాయాల పరంగా ముందంజలో ఉంచడమేనని మంత్రి స్పష్టం చేశారు.?

ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆర్.వి కర్ణన్, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, వెంకన్న, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, ప్రాజెక్టు సిఈ భాస్కర్ రెడ్డి, మెయింటెనెన్స్ సి ఈ సహదేవ్ రత్నాకర్, సి సి పి శ్రీనివాస్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రామ్ నాయక్, ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ప్రాజక్టు మెయింటేన్ ఎస్ ఈ లు, ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా "తిరంగా యాత్ర"

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** శనివారంనాడు సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ ట్యాంక్‌బండ్ పై ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు "తిరంగా యాత్ర" అంగరంగ వైభవంగా ప్రారంభం అయింది.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు:

మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు

మాజీ కేంద్రమంత్రి సీహెచ్ విద్యాసాగర్ రావు

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డికే అరుణ

డీఆర్డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి

జమ్ముకశ్మీర్ మాజీ డీజీలు రాజేంద్రకుమార్ , గోపాల్ రెడ్డి

సీఆర్పీఎఫ్ మాజీ డీజీ కృష్ణారెడ్డి

సమ్మక్క-సారక్క యూనివర్సిటీ వీసీ వై.ఎల్ శ్రీనివాస్

ప్రముఖ నటి శ్రీమతి జయప్రద , సినీహీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ , మాజీ పార్లమెంట్ సభ్యురాలు ప్రముఖ నటి శ్రీమతి జయప్రద, ప్రముఖ నటి శ్రీమతి మంచు లక్ష్మి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తనయుడు రామకృష్ణ , ప్రముఖ గాయనీ శ్రీమతి మంగ్లీ , మందకృష్ణ మాదిగ

పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి

ఈ యాత్రలో దేశ రక్షణకు ప్రతీకలుగా మిలటరీ అధికారులు పాల్గొన్నారు.

లెఫ్టినెంట్ జనరల్ రవిప్రసాద్ , నారాయణన్

మేజర్ జనరల్ రజత్ మజూర్ , శ్రీనివాసరావు కల్నల్ నగేష్

వీరితో రాజకీయ ప్రముఖ నాయకులు

బిజెఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

శాసనమండలి బీజేపీ పక్షనేత ఏవీఎన్ రెడ్డి

పార్లమెంట్ సభ్యులుఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి,ప్రం రఘునందన్ రావు, ఆర్ కృష్ణయ్య, గోడెం నగేష్, శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి, రామారావు పవర్, పైడి రాకేష్ రెడ్డి,ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా శాసనమండలి సభ్యులు సి అంజిరెడ్డి మల్కా కొమరయ్య బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, బంగారు శృతి, దుగ్యాల ప్రదీప్ కుమార్, తిరంగా యాత్ర సభ్యులు డాక్టర్ గౌతమ్ రావు మరియు ఇతర నేతలు పాల్గొన్నారు

ఈ "తిరంగా యాత్ర" ద్వారా భారత మిలటరీ బలగాలకు సంఘీభావం తెలుపుతూ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రజలు, యువత పెద్దఎత్తున పాల్గొని ఈ యాత్రను విజయవంతం చేశారు.

# దేశానికి తెలంగాణ రోల్ మోడల్

## టిపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంమాట్లాడుతూ

**నిజామాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** దేశానికి తెలంగాణ రోల్ మోడల్

ఉనికి కోసమే బిఆర్ఎస్ నేతల ఆరాటంబిఆర్ఎస్ లో కవిత, కేటీఆర్, హరీష్ రావు పోరుతో మూడు ముక్కలాట నడుస్తోంది

మూడు ముక్కలాట పోరు తాళలేక కేసిఆర్ ఫాం హౌస్ కే పరిమితమయ్యిండు

వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయ ముఖ చిత్రంలో బిఆర్ఎస్ పార్టీ కనపడదు

మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం బీజేపీకి పరిపాటిగా మారింది

ఆపరేషన్ సిందూర్ పై ప్రధాని మోదీ వైఖరితో ఆయన సత్తా ఏంటో తేలిపోయింది

భారత్ - పాక్ వార్ లో అమెరికా జోక్యంపై దేశ ప్రజలు జీర్ణించుకోలేని పరిస్థితి

యుద్ధం తో సాధించింది ఏమిటి? కోల్పోయింది ఏమిటి? అన్న విషయంపై కేంద్రం క్లారిటీ ఇవ్వడం లేదు ఇచ్చిన హామీల అమలుకు అనుగుణంగా పాలన అందిస్తున్నాంసిఎం రేవంత్,మంత్రులు సఖ్యతతో ప్రజాభిప్రాయానికి మేరకు పాలన సిఎం రేవంత్ రెడ్డి గారు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కుల సర్వే నిర్వహించి చరిత్ర సృష్టించారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

కేంద్రం జనగణన తో పాటు కులగణన చేస్తామని ప్రకటించడం రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పార్టీ విజయంసిఎం రేవంత్ రెడ్డి,మంత్రుల పాలనలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారింది

పార్టీ సీనియర్లకు సముచిత ప్రాధాన్యం కల్పించేలా సలహా మండలి కమిటీ. పార్టీకి - ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేయడానికి కమిటీ దోహదపడుతుంది

రోజువారీ పొలిటికల్ యాక్టివిటీ కోసం పొలిటికల్ అఫైర్స్ కమిటీలను నియమిస్తాం

రాజ్యాంగ పరిరక్షణ కోసం సంవిధాన్ బచావో కమిటీ ఏర్పాటు చేసి కొంత మంది సీనియర్లకు, శాసన సభ్యులకు చోటు కల్పిస్తాం

2026లో డిలిమిటేషన్ దృష్ట్యా పార్టీకి సలహాలు ,సూచనల కోసం డిలిమిటేషన్ కమిటీని నియమిస్తాం పార్టీలోని కొత్త , పాత నేతల మధ్య సమన్వయం పై ప్రత్యేక దృష్టి

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను వక్రీకరించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేశారు

అసత్య ప్రచారం పై మంత్రి కొండా సురేఖ సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేయబోతున్నారు

బీజేపీ, బిఆర్ఎస్ నేతలు దిగజారి కాంగ్రెస్ పై సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారు

మధ్యప్రదేశ్ తరహాలో సోషల్ మిడియలో విష ప్రచారాన్ని అడ్డుకునేందుకు క్షుణ్ణంగా అధ్యయనం చేసి చట్టం తెచ్చే యోచన చేస్తున్నాం

తెలంగాణలో సీఎం మార్పు అనేది ప్రతిపక్షాల కల్పిత కుట్రఉచిత బస్సు మొదలు సన్న బియ్యం పంపిణీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం బృహత్తర కార్యకమాలను చేపట్టింది

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కుంటుపడిన విద్య, వైద్య రంగాలను మెరుగుపరుస్తున్నాం

విద్య పరంగా రూ. 200 కోట్లతో అధునాతన , సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను ఏర్పాటు చేయబోతున్నాం

వైద్యం పరంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ నుంచి నిమ్స్ వరకు ప్రక్షాళన చేసి బలోపేతం చేస్తున్నాం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 65 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చింది

# భూభారతి చట్టం.. రైతుల చుట్టం..

**18 రాష్ట్రాల్లో భూభారతి పై అధ్యయనం చేశాం..**
**ప్రజలు మేధావులతో చర్చించాకే చట్టంగా రూపొందించాం..**
**దేశంలోనే రోల్ మోడల్..**
**ధరణితో రైతులు అరిగోసపడ్డారు..**
**జూన్ 2 నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులు..**
**రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం..**
**రైతులను అధికారులు**
**ఆత్మీయంగా..అక్కున చేర్చుకోవాలి..ఇబ్బంది పెట్టవద్దు..**
**భూ సమస్యలు పరిష్కరించాలి..**
**త్వరలో ధర్మపురికి ఆర్డిఓ, సబ్ రిజిస్టర్ కార్యాలయాల మంజూరు..**
**ప్రభుత్వం ప్రకటన చేస్తే ధర్మపురిదే మొదటి పేరు..**
**ఎండపల్లి.. బీర్పూర్ కు మండల కార్యాలయాల మంజూరు..**
**బుగ్గారం రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**బుగ్గారంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద రెవెన్యూ సదస్సు ప్రారంభం**
**ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ హాజరు..**
**రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేసిన మంత్రి, విప్, కలెక్టర్**









**జగిత్యాలజిల్లా ప్రజాబలం ప్రతినిధి:**భూభారతి చట్టం రైతుల చుట్టమని, రైతులు, ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు.

శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని, 18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామని, అక్కడ భూ సమస్యలకు సంబంధించి ఏమేం చర్యలు చేపట్టారావు తెలుసుకున్నామన్నారు. లక్షలాది మంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు ఆకాంక్షల మేరకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదవారికి న్యాయం జరగాలని, భూమి ఉన్న ఆసాములకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే అద్భుతమైన చట్టాన్ని తెచ్చామని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలిసి ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తిప్పలు పెట్టారని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివిధ భూ సమస్యలకు సంబంధించి 13వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభించే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించామని, తాసిల్దార్ స్థాయి నుంచి సిసిఎల్ఏ వరకు అధికారాలను వికేంద్రీకరించి రైతులకు మేలు జరిగేలా చూస్తున్నామన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఆపిల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

ఈ నెల ఆఖరి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పూర్తి చేస్తామని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని ఈ కార్యక్రమము ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రతి నియోజకవర్గానికి 3500 రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు కట్టించి ఇస్తామని, పేదల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 28 మండలాల్లో 28 గ్రామాల్లో భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, వీటిలో అత్యధికంగా సాదా బైనామాలకు సంబంధించిన భూ సమస్యలే వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, భూ సమస్యలు పరిష్కారం కాక కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింన్నారు. ధరణిలో ఉన్న లోపాల వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేకపోయాయని, గత ప్రభుత్వ హాయంలో ఐదు సంవత్సరాల కాలంలో దాదాపు పది లక్షల భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు కంప్యూటర్లోనే ఉంచింది తప్పా పరిష్కారం చూపలేకపోయిందన్నారు. భూభారతి చట్టంలో ట్రిబ్యూనల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని, భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు భూ పంచాయతీలు రాకుండా చట్టంలో పలు అంశాలను పొందుపరీచామని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా భూమిని సర్వే చేసుకునే రైతులకు సంబంధించి పాసుబుక్ లో మ్యాపులను పొందుపరుస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ ను కూడా పొందుపరుస్తామన్నారు.

భవిష్యత్తులో భూ సమస్యలు రాకుండా కూడా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఇందులో భాగంగా 10956 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను కేటాయిస్తామని తెలిపారు. డిసెంబర్ 31 కి భూమి అమ్మకాలు..కొనుగోలు సంబంధించి పక్కాగా లెక్కలు తీసేలా భూభారతి చట్టంలో రూపొందించామని తెలిపారు. భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలు మెప్పు పొందే చట్టమని, అద్భుతమైన భూభారతి పథకాన్ని రైతులంతా చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు రైతులను ఇబ్బందులు పెట్టకుండా భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ధర్మపురి లో ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ప్రకటించే జాబితాలో ధర్మపురి పేరే మొదటగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ పాలన అంటేనే పేదల కష్టాలు తీరుస్తుందన్నారు. అదేవిధంగా ఎండపల్లి బీర్పూర్ మండలాలకు సొంత కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు రైతులను ప్రేమగా బాధ్యతాయుతంగా అక్కున చేర్చుకొని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

**భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి చట్టం..**
**రైతులు సద్వినియోగం చేసుకోవాలి..**
**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

రైతులు ఇబ్బందులు పడకుండా వారి భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణకుమార్ పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు తెచ్చిన ధరణి వల్ల రైతుల అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ధరణి వల్ల రైతులు అరిగోషపడ్డారని, భూభారతి చట్టం రైతులకు చుట్టమని చెప్పారు. రైతులు చట్టాన్ని ఉపయోగించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. గత పాలకుల నిర్వాకం వల్ల రైతులు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. ధర్మపురి లో రెవెన్యూ డివిజన్ కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఇందుకోసం మంత్రి సానుకూలంగా స్పందించారు. వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి నియోజకవర్గంలో సాగునీటిని అందించకుండా కేసీఆర్ హరీష్ రావు తమ సొంత ప్రాంతాలకు తీసుకెళ్లారని ఆరోపించారు. నాడు అధికారంలో ఉండగా బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి అభివృద్ధి చేస్తామని వాగ్దానం చేసి పట్టించుకోలేదని పేర్కొన్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల అండదండలతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించానని తెలిపారు. నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు.

**పేదల సంక్షేమం కోసం**
**ప్రభుత్వం గొప్పగా పనిచేస్తున్నది..**
**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్..**

గతంలో ఎన్నడూ చూడని విధంగా కనివిని ఎరుగని రీతిలో పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా పని చేస్తున్నదని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 1975 సంవత్సరంలో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ఇందిరమ్మ ఇండ్లు నేటికీ గ్రామాల్లో చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తూ సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ నిల నిర్మాణం సాధ్యమవుతుందన్నారు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం అద్భుతంగా ఉందన్నారు. భూభారతి చట్టం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమయంలో తనకు మాట్లాడే అవకాశం దక్కడం జీవితంలో మర్చిపోలేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, నాయకులు ప్రజలకు వివరించాలని సూచించారు.

**భూ సమస్యల పరిష్కారానికి**
**ప్రత్యేక దృష్టి..**
**గ్రామాల వారీగా పక్కాగా**
**భూ రికార్డులు..**
**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుగ్గారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, భూ సమస్యలకు సంబంధించి 844 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో అత్యధికంగా సాదాబైనామాకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయనీ, భూ సమస్యలను అన్నింటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. గ్రామాల వారిగా రెవెన్యూ రికార్డులు భూ రికార్డులు భద్రంగా ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని సమస్యల పరిష్కారానికి చక్కగా వినియోగించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పలువురు రైతులకు భూమి హక్కు పత్రాలను అందించారు. అంతకుముందు మంత్రి శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి శేష వస్త్రం, గజమాలతో ఘనంగా సన్మానించారు




## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా తిరంగ యాత్రలో పాల్గొన్న బజరంగ్ సేన

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్, మే 17 ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా తిరంగ యాత్రలో పాల్గొన్న బజరంగ్ సేన బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మనోజ్ మొగల్గిడ్డి, నగర యువజన కార్యదర్శి నరేష్‌లతో కలిసి పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై నిర్ణయాత్మక మిషన్ అయిన ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా పూర్తి చేయడానికి మద్దతుగా నిర్వహించిన తిరంగ యాత్రలో పాల్గొన్నారు.
ఉగ్రవాదంపై పోరాటంలో అచంచలమైన దేశభక్తి మరియు ఐక్యతను ప్రదర్శించే బజరంగ్ సేన సభ్యులు మరియు మద్దతుదారులు ఈ యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా, మాజీ కార్పొరేటర్ వై. కృష్ణతో కలిసి బృందం ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు పుష్పగుచ్ఛాలు సమర్పించి, ఆయన వారసత్వాన్ని మరియు దేశానికి చేసిన కృషిని గౌరవించింది.ప్రముఖ సామాజిక కార్యకర్త కృష్ణ గుప్తా కూడా తిరంగ యాత్రలో చేరి, ఆ లక్ష్యానికి తన సంఘీభావాన్ని తెలియజేశారు.దేశభక్తి నినాదాలు మరియు జాతీయ సమగ్రత మరియు ఐక్యతను కాపాడుతామని ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి తదితరులు పాల్గొన్నారు

# పాపం... ఇప్పట్లో బెయిల్ కష్టమే...

విజయవాడ, మే 17,మాజీ ఎమ్మెల్యే వంశీని కేసుల మీద కేసులు వెంటాడుతున్నాయా? ఇప్పట్లో ఆయనకు బెయిల్ లభించడం కష్టమేనా? ఒక కేసు తర్వాత మరో కేసు మీద పడుతుండడంతో ఇక ఆయన జైలు నుంచి బయటకొచ్చేది కష్టమేనా? అంటే అవుననే సమాధానం వస్తోందని రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయి.వంశీపై తాజాగా నకిలీ ఇళ్ల పట్టాల కేసులో నూజివీడు కోర్టు రిమాండ్ విధించడంతో ఇక ఆయనకు ఇప్పట్లో బెయిల్ రానట్లే అన్న టాక్ ఏపీ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. అంతేకాదు..వంశీపై పోలీసులు మరో రెండు కేసులను నమోదు చేయడంతో ఆయన మెడకు ఉచ్చు బిగిసినట్లే అన్న చర్చ నడుస్తోంది. ఇంతకీ వంశీపై నమోదైన కేసులేన్ని..గత ప్రభుత్వంలో చేసిన కొన్ని పనులు ఆయన్ని వెంటాడుతున్నాయా?వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కేసులు వెంటాడుతున్నాయి. వంశీకి తాజాగా నూజివీడు కోర్టు రిమాండ్లో మరో రిమాండ్ విధించింది. బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసుకు సంబంధించి జరిగిన విచారణలో న్యాయస్థానం ఆయనకు ఈనెల 29 వరకు రిమాండ్ విధించింది. ఇదే కేసులో వంశీతో పాటు ఆయన ప్రధాన అనుచరుడు ఓలుపల్లి మోహన్ రంగారావుకు కూడా 14రోజుల రిమాండ్ విధించారు.మరోవైపు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీపై పీటీ వారెంట్కు నూజివీడు కోర్టు అనుమతి ఇచ్చింది. వంశీపై వరుసగా కేసులు నమోదు అవడంతో పాటు రిమాండ్ ఖైదీగా విజయవాడ జైలులో కొనసాగుతున్నారు. ఇప్పటికే వంశీపై గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో 71వ నిందితుడిగా ఉన్నారు. ఆ కేసు నుంచి బయటపడేందుకు ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ను కిడ్నాప్ చేసి బెదిరించిన కేసులో ఏ1గా ఉన్నారు. మరోవైపు భూకబ్జా కేసుకు సంబంధించి వంశీపై మరో కేసు నమోదైంది.ఈ రెండు కేసుల్లో ఇప్పటికే వంశీకి బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా ఆయనపై గన్నవరం పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదు అయ్యింది. గన్నవరం నియోజకవర్గం కొండపావులూరులో జరిగిన అక్రమ క్వారీ గ్రావెల్ తవ్వకాలపై కేసు నమోదు చేశారు పోలీసులు. వంశీ, అతని అనుచరులపై గనులశాఖ ఏడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైనట్టు సమాచారం. మొత్తం 58 పేజీలతో గనులశాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. దీనిపైన పిటి వారెంట్ కోర్టులో దాఖలు చేయాలని పోలీసులు నిర్ణయించారు.వల్లభనేని వంశీపై 2019 ఎన్నికలకు ముందు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసు ఇదివరకే నమోదైనా..ఆ కేసును రీ ఓపెన్ చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరారు. 2019లో వంశీ తన నియోజకవర్గంలోని 3 మండలాల్లో ఇళ్ల పట్టాలిచ్చారు. స్థలం ఎక్కడో చూపకుండా అప్పట్లో పట్టాలిచ్చారు. ఈ వ్యవహారం ఎన్నికలయ్యాక వెలుగుచూసింది. బాపులపాడు మండలంలో వెలుగుచూసిన నకిలీ ఇళ్ల పట్టాల ఉదంతం గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో కూడా ఉందని తేలింది. తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఈ పట్టాలిచ్చారన్నది వంశీపై అభియోగం. బాపులపాడు తహసీల్దార్ఫిన్ లో కేసు పెట్టారు. ఈ కేసు తర్వాత వంశీ..జగన్ను దగ్గరకావడంతో ఆ తర్వాత కేసు మరుగున పడిపోయింది. అయితే గన్నవరం ఎమ్మెల్యే డిమాండ్తో ఈ కేసు రీ ఓపెన్చేసే పరిస్థితి కనిపిస్తోంది. అలాగే, అనుమతులు లేకుండా 210 కోట్ల మేర మట్టిని అక్రమంగా తరలించినట్టు విజిలెన్స్అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం కూడా నిర్ధారించినట్టు తెలుస్తోంది. దీనిపై కూడా కేసు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. వంశీ తప్పించుకోకుండా ఉండేందుకు కేసులన్నీ బనాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.వల్లభనేని వంశీని కృష్ణలంక పోలీసు స్టేషన్కు తీసుకొచ్చిన సమయంలోనే ప్రభుత్వానుమతి నమోదులో నిఘా వర్గాలకు చెందిన అత్యున్నత అధికారులు భేటీ అయ్యారట. రెండు జిల్లాల్లో వంశీ చేసిన అరాచకాలేంటి? వాటికి సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా? వంటి వివరాలను సేకరించటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వంశీ వ్యాపార కార్యకలాపాలు ఏంటి? వంశీ అనుచరులు, వారిపై ఉన్న వివాదాలు వంటి వాటిపై కూడా ఆరా తీస్తున్నారు.ఇలా ఒకదాని తర్వాత మరొకటి కేసులు నమోదు చేసి ఆయన్ని విజయవాడ జైలు నుంచి బయటకు రాకుండా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా పావులు కదుపుతుందన్న చర్చ ఏపీ రాజకీయవర్గాల్లో కొనసాగుతోంది. ఒక కేసులో బెయిలొస్తే?మరో కేసును బనాయించి జైల్లోనే ఉండేవిధంగా ప్లాన్ చేస్తున్నారట. వైసీపీ హయాంలో ఆయన చేసిన అవినీతి చిట్టా మొత్తాన్ని వెలికితీయాలన్న ఆలోచనలో ఉందట కూటమి సర్కార్. మరి రానున్న రోజుల్లో వంశీ రాజకీయ భవిష్యత్ ఏంటన్నదది ఆసక్తికరంగా మారింది. వరుస కేసులతో ఇలా రిమాండ్ ఖైదీగా విజయవాడ జైల్లోనే ఉంటారా లేక కొద్ది రోజుల తర్వాత బెయిల్ పై బయటకు వస్తారా అన్నది చూడాల్సి ఉంది.

# ఉగ్రవాదులను అప్పగిస్తేనే పాక్‌కు సింధు జలాలు

న్యూఢిల్లీ, మే 17, (న్యూస్ పల్స్) భారత్?పాకిస్థాన్ సంబంధాలలో సింధూ జలాల ఒప్పందం ఎప్పుడూ కీలకమైన అంశంగా ఉంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ తీసుకున్న కఠిన చర్యలు, ముఖ్యంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసే దిశగా అడుగులు వేయడం, పాకిస్థాన్‌ను ఒత్తిడిలోకి నెట్టివేసింది. ఈ నిర్ణయం పాకిస్థాన్ ఆర్థిక, వ్యవసాయ రంగాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. పాక్ ఇప్పుడు చర్చలకు సిద్ధమని ప్రకటిస్తూ భారత్‌ను ఒప్పందాన్ని పునఃసమీక్షించాలని వేడుకుంటోంది.సింధూ జలాల ఒప్పందం 1960లో భారత్, పాకిస్థాన్ మధ్య, ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, సింధూ నదీ వ్యవస్థలోని ఆరు నదులను రెండు దేశాల మధ్య పంచుకున్నారు. బియాస్, రావి, సట్లెజ్ నదుల నీటిని భారత్‌కు, సింధూ, జీలం, చీనాబ్ నదుల నీటిని పాకిస్థాన్‌కు కేటాయించారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య అనేక యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, దాదాపు ఆరు దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇది అంతర్జాతీయంగా విజయవంతమైన నీటి పంపిణీ ఒప్పందంగా పరిగణించబడుతుంది.పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది, ఇందులో సింధూ నదీ వ్యవస్థ నీరు ప్రధానమైన వనరు. దాదాపు 80% వ్యవసాయ భూములు ఈ నీటిపై ఆధారపడతాయి. భారత్‌లోనూ జమ్మూ?కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఈ నదులపై ఆధారపడతాయి.2025లో జమ్మూ?కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరోసారి ఉద్రిక్తతలను రేకెత్తించింది. ఈ దాడిని పాకిస్థాన్ మద్దతు ఉన్న ఉగ్రవాద సంస్థలు చేసినట్లు భారత్ ఆరోపించింది. ఈ సంఘటన తర్వాత భారత్ కఠిన వైఖరి అవలంబించి, సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసే దిశగా చర్యలు తీసుకోవడం ప్రారంభించింది.భారత్ తన నియంత్రణలో ఉన్న నదుల నీటిని పూర్తిగా ఉపయోగించుకునేందుకు, ఆనకట్టలు, జలాశయాల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. జమ్మూ?కాశ్మీర్‌లో కొత్త జలవిద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభించడం, నీటి ప్రవాహాన్ని నియంత్రించడం వంటి చర్యలు పాకిస్థాన్‌లో ఆందోళనను రేకెత్తించాయి. ఈ చర్యలు పాకిస్థాన్‌కు నీటి కొరతను సృష్టించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.సింధూ నదీ వ్యవస్థ నీటిపై ఆధారపడిన పాకిస్థాన్ వ్యవసాయ రంగం ఈ చర్యల వల్ల తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. పంజాబ్, సింధ్ ప్రాంతాలలో సాగునీటి కొరత ఏర్పడితే, ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గి, ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతుంది. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పాకిస్థాన్‌కు ఇది మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. సింధూ జలాల ఒప్పందం అంతర్జాతీయ ఒప్పందం కావడంతో, దాన్ని రద్దు చేయడం లేదా ఉల్లంఘించడం వల్ల భారత్‌పై అంతర్జాతీయ ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. పాకిస్థాన్ ఈ అంశాన్ని ప్రపంచ బ్యాంకు, ఐక్యరాజ్య సమితి వంటి వేదికలలో లేవనెత్తేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, భారత్ యొక్క దఢమైన వైఖరి పాకిస్థాన్‌ను చర్చల బాట పట్టేలా చేసింది.పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యలు పాకిస్థాన్‌ను దిక్కుతోచని స్థితిలోకి నెట్టాయి. ఒప్పందాన్ని పునఃసమీక్షించాలని, చర్చలకు సిద్ధమని పాకిస్థాన్ ప్రకటించడం దీనికి నిదర్శనం. గతంలో ఉగ్రవాదంపై భారత్ ఆరోపణలను తోసిపుచ్చిన పాకిస్థాన్, ఇప్పుడు దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించేందుకు ఆసక్తి చూపుతోంది.పాకిస్థాన్ తన ఆర్థిక, వ్యవసాయ సమస్యలను అంతర్జాతీయంగా లేవనెత్తి, భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. చైనా, సౌదీ అరేబియా వంటి మిత్ర దేశాల మద్దతును కోరుతూ, సింధూ జలాల సమస్యను రాజకీయంగా ఉపయోగించే అవకాశాన్ని వెతుకుతోంది.భారత్ తన నియంత్రణలో ఉన్న నదులపై జలవిద్యుత్ ప్రాజెక్టులను వేగవంతం చేస్తోంది. కిష్త్వార్, రత్లే వంటి ప్రాంతాలలో కొత్త ఆనకట్టల నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలు పాకిస్థాన్‌కు నీటి ప్రవాహాన్ని తగ్గించే అవకాశం ఉంది.సింధూ జలాల ఒప్పందంపై భారత్ తీసుకున్న కఠిన నిర్ణయం పాకిస్థాన్‌ను ఆర్థిక, వ్యవసాయ సంక్షోభం వైపు నెట్టివేసింది. అయితే, ఈ ఉద్రిక్తత అంతర్జాతీయ ఒత్తిడిని, రాజకీయ సవాళ్లను తెచ్చే అవకాశం ఉంది. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు, సమన్వయం ఈ సమస్యను పరిష్కరించడంలో కీలకం కానుంది.

# పోలీస్ వాహనాలకు పెట్రో బకాయిలు

అదిలాబాద్, మే 17, తెలంగాణలో పోలీసు శాఖ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. పోలీస్ వాహనాలకు పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవడంతోపాటు, స్టేషన్ నిర్వహణ, వాహన మరమ్మతులకు సంబంధించిన బిల్లులు చెల్లింపులు పెండింగ్‌లో ఉండడం వల్ల పోలీసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పోలీస్ కమిషనరేట్‌లు, ఎస్పీ కార్యాలయాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.పోలీస్ వాహనాలకు ఇంధన సరఫరా కొరత రాష్ట్రవ్యాప్తంగా సమస్యగా మారింది. జనవరి 2025 నుంచి పెట్రోల్, డీజిల్ బిల్లులు చెల్లించకపోవడంతో ఇంధన సరఫరాదారులు సేవలు నిలిపివేస్తున్నారు. కరీంనగర్ కమిషనరేట్‌లో రూ. కోటికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండగా, సిరిసిల్ల, రామగుండం ప్రాంతాల్లో రూ.40 లక్షలకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో, అత్యవసర పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపడం కష్టతరంగా మారింది.పోలీస్ స్టేషన్ నిర్వహణకు కేటాయించాల్సిన బడ్జెట్ కూడా గత మూడు నెలలుగా అందడం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రెండు కమిషనరేట్‌లు, రెండు ఎస్పీ కార్యాలయాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. స్టేషన్‌లలో కనీస సౌకర్యాలైన కార్యాలయ సామగ్రి, విద్యుత్ బిల్లులు, ఇతర నిత్యావసరాలకు కూడా నిధులు అందక, సిబ్బంది సొంత ఖర్చులతో ఈ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

.పోలీస్ వాహనాల మరమ్మతులకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లించకపోవడంతో, వాహనాలు రిపేర్ కాకుండా గ్యారేజీల్లోనే ఉంటున్నాయి. దీనివల్ల అత్యవసర సమయాల్లో పెట్రోలింగ్, నేర నియంత్రణ వంటి కీలక విధులు దెబ్బతింటున్నాయి. కొన్ని సందర్భాల్లో, పోలీసులు సొంత డబ్బుతో రిపేర్‌లు చేయించి, బిల్లులు సమర్పించిన తర్వాత సర్దుబాటు చేసుకునే పరిస్థితి నెలకొంది.నిధుల కొరతతో పోలీసు సిబ్బంది తమ సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంధనం, స్టేషన్ నిర్వహణ, వాహన రిపేర్‌ల కోసం ఖర్చు చేసిన డబ్బును తిరిగి పొందడానికి నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఆర్థిక ఒత్తిడి వల్ల పోలీసుల ఉత్సాహం, విధి నిర్వహణపై ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులు కోరుతున్నారు. బిల్లుల చెల్లింపులు, బడ్జెట్ కేటాయింపులను వేగవంతం చేయాలని, లేకపోతే రాష్ట్రంలో చట్టబద్ధత, శాంతిభద్రతల నిర్వహణపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ పోలీసు శాఖ ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం వల్ల రోజువారీ కార్యకలాపాలు, నేర నియంత్రణ ప్రభావితమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, నిధుల కేటాయింపు, బిల్లుల చెల్లింపు ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉంది.

# ఎలిమ్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రారంభానికి ముందు ఆహ్వానం)







హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిఎలిమ్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రీ-లాంచ్ ఈవెంట్‌కు మిమ్మల్ని సంతోషంగా ఆహ్వానిస్తున్నాము. ఈ ఈవెంట్ లో మా ఉత్పత్తు ద్వారా మీ గృహము, ఆఫీసు పరిశుభ్రత, సంరక్షణ ఎలా చేసుకోవాలో సగర్వంగా ఆవిష్కరిస్తాము. ఇక ఈ ఈవెంట్ లో మా కంపెనీ రసాయన ఉత్పత్తులతో ఆరోగ్య కరమైన వాతావరణం ఎలా రూపొందించుకోవచ్చన్నది తెలియజేయడంతో పాటు ఉత్తేజకరమైన కొత్త వ్యాపార అవకాశాలను కూడా తెలియజేస్తాము.

ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనమని ఎలిమ్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ సూపర్ స్టాక్ పెట్టుబడిదారులు, జాతీయ, అంతర్జాతీయ డీలర్లు, విలువైన భాగస్వాములను ఆహ్వానిస్తోంది. ఈ కార్యక్రమం మా వినూత్న శ్రేణి పర్యావరణ అనుకూల రసాయన పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. పరిశుభ్రత, స్థిరత్వం మరియు పరిశ్రమ శ్రేష్ఠతలో కొత్త ప్రమాణాలను కూడా నిర్దేశిస్తుంది.

మా కంపెనీ ...

ఎలిమ్ కెమ్ అనేది పర్యావరణ అనుకూలమైన, వినూత్నమైన మరియు నైతికంగా అభివృద్ధి చేయబడిన రసాయన ఉత్పత్తులను రూపొందించడానికి అంకితమైన %×గా%- సర్టిఫైడ్ బ్రాండ్. %=ఆ% మరియు అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలపై బలమైన ప్రాధాన్యతతో, మేము సురక్షితమైన, అధిక-పనితీరు పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉన్నాము.

పారదర్శక వ్యాపార పద్ధతులు

సకాలంలో మరియు సురక్షితమైన డెలివరీ

సురక్షితమైన, స్థిరమైన ప్యాకేజింగ్

దీర్ఘకాలిక క్లయింట్-కేంద్రీకృత సంబంధాలు

మా ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో ఇవి ఉన్నాయి:

ఇల్లు %ఆ% ఆఫీస్ శుభ్రపరిచే పరిష్కారాలు:

ఫ్లోర్ క్లీనర్, టాయిలెట్ క్లీనర్, బాత్రూమ్ క్లీనర్, కిచెన్ క్లీనర్, డిష్ వాష్ జెల్, టైల్ క్లీనర్, గ్రానైట్ క్లీనర్, గ్లాస్ క్లీనర్, మల్టీ-పర్పస్ డిస్ఇన్ఫెక్టెంట్ స్ప్రే, స్టెయిన్‌లెస్ స్టీల్ పాలిష్

ఫాబ్రిక్ %ఆ% వ్యక్తిగత పరిశుభ్రత పరిష్కారాలు:

డిటర్జెంట్ లిక్విడ్, ఫాబ్రిక్ కండిషనర్, హ్యాండ్ వాష్, శానిటైజర్ లిక్విడ్, ఎయిర్ ఫ్రెషనర్, రీడ్ డిఫ్యూజర్ ఆయిల్

స్పెషాలిటీ కేర్ ఉత్పత్తులు:

కార్ వాష్ షాంపూ, ఫర్నిచర్ క్లీనర్

ఈ ప్రీ-లాంచ్ ఈవెంట్ సంబంధాలను పెంపొందించడానికి, వ్యాపార సహకారాలను అన్వేషించడమే కాదు, పరిశ్రమ ఆలోచన ఏంటో మీ అందరితో పరస్పరం చర్చించడం కూడా జరుగుతుంది. మా ఉత్పత్తి అభివృద్ధి దృష్టి మరియు %ఆగా×వీ% రసాయన పరిశ్రమ భవిష్యత్తును ఎలా రూపొందించాలనే లక్ష్యంతో మీరు కూడా భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాము.

ఈవెంట్ ముఖ్యాంశాలు:

ప్రత్యేకమైన ఉత్పత్తి ఆవిష్కరణ

కొత్త వ్యాపార అవకాశాలు

నిపుణులతో ప్యానెల్ చర్చలు

పరిశ్రమ నాయకులతో నెట్‌వర్కింగ్

ఈవెంట్ వివరాలు:

తేదీ: 17 మే 2025సమయం: సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు

స్థలం: ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ, ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఫెడరేషన్ హౌస్, 11-6-841, రెడ్ హిల్స్, హైదరాబాద్, 500004, తెలంగాణ,

మరిన్ని వివరాలకు, దయచేసి సంప్రదించండి: పివి కృష్ణ (ఛైర్మన్) ౦91 99082 65633

మాతో చేరండి మరియు పర్యావరణ అనుకూల రసాయన సంరక్షణ పరిష్కారాలలో కొత్త యుగంలోకి అడుగుపెట్టండి.

# మండలి ఛైర్మన్ పై అవిశ్వాసం..

విజయవాడ, మే 17, ఏపీలో( కూటమి దూకుడు మీద ఉంది. పాలనాపరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి కూడా హాజరు కావడం లేదు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రకటనలు చేస్తున్నారు తప్ప.. నేరుగా ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలి కొండంత అండగా నిలుస్తోంది. ఆ పార్టీ బలమైన వాయిస్ వినిపించగలుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించి పై చేయి సాధించాలని కూటమి భావించింది. కానీ ఈ ప్రయత్నాన్ని కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డు తగులుతోంది. శాసనమండలి ఛైర్మన్ మోసేన్ రాజు ద్వారా ఆ రాజీనామాలు ఆమోదించకుండా పెండింగ్ లో పెట్టించి. దీంతో కూటమి తాజాగా ఓ నిర్ణయానికి వచ్చింది. ఏకంగా శాసనమండలి ఛైర్మన్ మోసేన్ రాజును దించేయాలన్న నిర్ణయానికి రావడం విశేషం.శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఆ పార్టీ బలం శాసనమండలిలో 38. అయితే ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. వారు రాజీనామాలు ప్రకటించి ఆరు నెలలు దాటుతోంది. కానీ ఇంతవరకు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో వారు త్రిశంకు స్వర్గంలో ఉండిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేక.. వేరే పార్టీలో చేరలేక సతమతం అవుతున్నారు.

తమ రాజీనామాను ఆమోదించాలని వారు లేఖలు రాస్తున్న ఛైర్మన్ మోసేన్ రాజు స్పందించడం లేదు. తాము సరైన ఫార్మేట్ లో రాజీనామా చేసినా ఛైర్మన్ స్పందించకపోవడంపై రాజీనామా చేసిన వారంతా ఆగ్రహంతో ఉన్నారు. న్యాయ పోరాటానికి సైతం సిద్ధపడుతున్నారు.ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత.. పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ వంటి ఎమ్మెల్సీలు అంతా రాజీనామా బాట పట్టారు. ఇటీవల శాసనమండలి వైస్ ఛైర్మన్ జకియాఖానం సైతం రాజీనామా చేశారు. అయితే వీరంతా ఫార్మేట్ లో రాజీనామా చేసిన.. మండలి ఛైర్మన్ ఆమోదించడం లేదు. నిత్యం పెండింగ్ లో పెడుతున్నారు. కనీసం సమాధానం కూడా ఇవ్వడం లేదు. ఎన్నిసార్లు లేఖలు రాసినా వారు స్పందించడం లేదు. అయితే వారంతా రాజీనామా చేసి కూటమి పార్టీల్లో చేరాలనుకున్నారు. అలా ఖాళీ అయిన స్థానాలు కూటమి ఖాతాలో చేరే అవకాశం ఉంది.

అదే జరిగితే కూటమి బలం అమాంతం పెరగనుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గుముఖం పట్టనుంది. అందుకే శాసనమండలి ఛైర్మన్ మోసేన్ రాజు ద్వారా ఆ రాజీనామాలు ఆమోదించకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు శాసనమండలి ఛైర్మన్ మోసేన్ రాజు పదవీకాలం 2028 వరకు ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గ.. కూటమి బలం పెరగాలంటే మరో ఏడాదిన్నర వేచి చూడాల్సి ఉంది.

అందుకే టిడిపి కూటమి ఒక బలమైన నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఏకంగా ఛైర్మన్ మోసేన్ రాజు పై అవిశ్వాసం పెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే ఒక పదిమంది ఎమ్మెల్సీల వరకు కూటమి వైపు వచ్చారు. ఇంకా చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారు. అటువంటి వారితో అవిశ్వాసానికి మద్దతుగా ఓటు వేయించి మోసేన్ రాజును ఛైర్మన్ కుర్చీ నుంచి దించేందుకు టిడిపి కూటమి గట్టిగానే ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## తెనాలి లో మంత్రి నాదెండ్ల పర్యటన

తెనాలి రాష్ట్ర ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఉదయం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ బొమ్మ దగ్గర నుంచి కవిరాజా పార్క్ మీదుగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. స్థానిక ప్రజల వద్ద నుండి సమస్యలని నేరుగా అడిగి తెలుసుకున్నారు. అధికారుల సమక్షంలోనే పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు

# భారంగా మారుతున్న కొండా..



వరంగల్, మే 17, మంత్రి కొండా సురేఖ అధికార పార్టీకి భారంగా మారారు. తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ పార్టీని, ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టేస్తున్నారు. మంత్రివర్గంలో ఉంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా తయారయ్యారు. గతంలోనూ ఒక సినీ హీరో కుటుంబం పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖ చివరకు న్యాయస్థానం మెట్లు ఎక్కాల్సి వచ్చింది. కొండాసురేఖ నిత్యం వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుండటంతో పాటు కాంగ్రెస్ హైకమాండ్ ఎన్ని మార్లు చెప్పినప్పటికీ ఆమె తీరు మారడం లేదు. కేటీఆర్ మీద కూడా వ్యక్తిగత ఆరోపణలు చేసి ఆమె పరువు నష్టం దావాను ఎదుర్కొన్నారు. ఇలా కొండా సురేఖ తరచూ ప్రభుత్వానికి పంటి కింద రాయిలా మారారు.మంత్రి కొండా సురేఖ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఫైల్స్ క్లియరెన్స్ చేయడం కోసం కొందరు మంత్రులు డబ్బు తీసుకుంటారని, తాను ఎలాంటి డబ్బు ఆశించలేదని కొండా సురేఖ తెలిపారు. ఇలా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖ తాను నిజాయితీ పరులానంటూ ఆమె చెప్పుకొచ్చారు. తన లా ఎవరూ ఉండరని కూడా అన్నారు. అంటే మిగిలిన కాంగ్రెస్ మంత్రులు అవినీతి పరులు అంటూ ఆమె పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు జనంలోకి వెళ్లిపోయాయి. తాను సుద్దపూసను అని చెప్పుకోవడంలో తప్పలేదు. కానీ తాను మిగిలిన మంత్రుల్లాగా ఫైళ్ల క్లియరెన్స్ కోసం డబ్బులు తీసుకోవడం లేదని చెప్పి కాంగ్రెస్ పార్టీ ఆగ్రహానికి గురయ్యారు. తాను నిజాయితీ పరురాలనని చెప్పుకోవడాన్ని ఎవరూ అభ్యంతరం పెట్టరు. కానీ మంత్రివర్గంలో ఉంటూ తాను ఒక్కరే ఫైళ్లు క్లియరెన్స్ కు డబ్బులు తీసుకోలేని అనడం అంటే... మిగిలిన మంత్రులకు కించపర్చినట్లేనని అంటున్నారు. ప్రభుత్వ కాలేజీ నిర్మాణానికి నాలుగున్న కోట్ల రూపాయలు ఖర్చయిందన్న కొండా సురేఖ తాను డబ్బు ఆశించకుండా కాలేజీ కట్టించానని చెప్పారు. ఇప్పుడు పార్టీలో నూ ఇది చర్చనీయాంశమైంది. మంత్రిగా ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పార్టీ కార్యకర్తలే ఆమె చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల మీడియా క్లిప్పింగ్స్ ను తెప్పించుకుని చూసినట్లు సమాచారం.అయితే తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో పాటు హైకమాండ్ నుంచి ఫోన్లు రావడంతో మంత్రి కొండా సురేఖ ఎప్పటిలాగానే వివరణ ఇచ్చుకున్నారు. తన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించారంటూ రొటీన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. తాను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్ కోసం అవినీతికి పాల్పడేవారని అన్నానని, తమ ప్రభుత్వం గురించి మాట్లాడలేదని ఆమె వివరణ ఇచ్చుకున్నారు. కానీ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు అప్పటికే పార్టీని, ప్రభుత్వాన్ని బాగాడ్యామేజీ చేశాయి.

**స్పందించిన కేటీఆర్**

చివరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సయితం కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిజమేనని, మంత్రిగా అంగీకరించినందుకు సంతోషంగా ఉందని ఆయన వ్యాఖ్యానించడం విశేషం.

మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి కారణం కాగా.. ఈ మాటలను ప్రతిపక్ష పార్టీలు విమర్శనాస్త్రాలుగా మార్చుకున్నాయి. మంత్రి కొండా సురేఖ మాటలు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతికి నిదర్శనం అంటూ.. విమర్శలు మొదలు పెట్టాయి. ఈ క్రమంలో మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ విషయమై ఎక్స్ వేదికగా స్పందించారు. నిజాలు మాట్లాడినందుకు కొండా సురేఖకు అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ కమీషన్ సర్కారు నడుస్తోందని, ఈ కమిషన్ ప్రభుత్వంలో మంత్రులు డబ్బులు తీసుకోకుండా ఫైళ్ల మీద సంతకాలు పెట్టరని సహచర మంత్రులే చెబుతున్నారని.. ట్వీట్ చేశారు. ఆ కమిషన్ మంత్రులు పేర్లు చెప్పి సిగ్గుపడేలా చేయాలంటూ ఎక్స్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**సురేఖ క్లారిటీ..**

వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో తాను మాట్లాడిన మాటలు వైరల్ కావడం, దానిపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తుండటంతో.. మంత్రి కొండా సురేఖ స్పందించారు. హనుమకొండ రాంనగర్ లోని తన నివాసంలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి, తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు కమిషన్లు తీసుకుని పనులు చేశారని చెప్పారు. తాను కాంగ్రెస్ మంత్రుల గురించి మాట్లాడలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో మంత్రులుగా పని చేసిన నేతలు.. సెల్ఫ్ ఎంక్వైరీ చేయించుకోండని హితవు పలికారు. మంత్రులు కాకముందు మీ ఆస్తులు ఎంత.. ఇప్పుడు ఎంత పెరిగాయో.. ఎంక్వైరీ చేయిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు.

**బద్నాం చేస్తున్నారు..**

తాను మాట్లాడిన దాంట్లో పూర్తి వీడియో ప్రసారం చేయకుండా.. ఎడిటింగ్ తో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోరంతను కొండంతలుగా చూపిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పథకాలు పేదలకు మాత్రమే అందాలని కాంగ్రెస్ సర్కారు చూస్తోందని, ప్రభుత్వాన్ని పారదర్శకంగా నడుపుతుంటే విష ప్రచారం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు సెక్రటేరియట్ ను చెడగొట్టి పోయారని.. ప్రతి చిన్న ఫైల్ కి డబ్బులు తీసుకునే తీరుగా మార్చారని ఆరోపించారు. మంత్రులు తప్పు చేశారంటూ చేస్తున్న ట్రోలింగ్ ఆపకపోతే సైబర్ క్రైమ్ కి ఫిర్యాదు చేస్తామని కొండా సురేఖ వార్నింగ్ ఇచ్చారు.

**మీకు ఆస్తులెలా వచ్చాయి..?**

తాము ఏం మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు భూతుగా చూస్తున్నారని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. తాను మంత్రులెవరైనా అని మాట్లాడానని, కానీ కాంగ్రెస్ మంత్రులు అని ఎక్కడా అనలేదని చెప్పారు. బీఆర్ఎస్ లో ఉన్న కేటీఆర్, కవితకు ఇంత పెద్దమొత్తంలో ఆస్తులెలా వచ్చాయని ప్రశ్నించారు. ఇల్లే లేదని చెప్పిన కవితకు.. అంత పెద్ద భవనం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కేటీఆర్ కు ఫామ్ హౌజ్ ఎలా వచ్చిందని నిలదీశారు. అవినీతికి పాల్పడకపోతే అన్ని ఆస్తులు ఎలా కూడబెట్టారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ నేతలు అవినీతికి పాల్పడి, కాంగ్రెస్ నేతలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

# పీక్ కు చేరిన విద్యుత్ వినియోగం

హైదరాబాద్, మే 17, గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, రాబోయే భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని.. భవిష్యత్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రేవంత్ సూచించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి.. రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు..రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఇది ఒక గొప్ప విజయం. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచింది.. అని సీఎం సంతోషం వ్యక్తం చేశారు.ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది. 2025?26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని.. భవిష్యత్తు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు.పెరుగుతున్నవిద్యుత్తు అంచనాలకు సరిపడేలా ఉత్పత్తిని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ పైన దృష్టి సారించాలని ఆదేశించారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టుల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని స్పష్టం చేశారుగ్లోబల్ కెపబులిటీ సెంటర్ల హబ్గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని సీఎం రేవంత్ వివరించారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు..ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని.. విద్యుత్తు శాఖ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలని.. సీఎం రేవంత్ ఆదేశించారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలని.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు10.ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీల్లేదని, హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సెక్రటేరియట్, నక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని సూచించారు.

# నేడు అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం




అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 18న నిర్వహిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో, సమాజ అభివృద్ధిలో మ్యూజియంల పాత్రపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రజల మధ్య సాంస్కృతిక మార్పిడి, పరస్పర సహకారం, శాంతి పట్ల అవగాహన కల్పించేందుకు ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మ్యూజియమ్స్ (ఐకామ్) సర్వప్రతినిధి సభ తీర్మానం ప్రకారం ఏటా మే నెల 18వ తేదీని అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంగా జరుపుకోవాలని 1977లో నిర్ణయించింది. మ్యూజియం నిపుణులు ప్రజలను కలవడానికి, మ్యూజియంలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారిని తెలియచేయడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతోంది.2009లో ఎక్కువ మంది దృష్టిని ఆకర్షించింది. 2009లో జరిగిన అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం వేడుకల్లో 90కి పైగా దేశాలలో 20,000 మ్యూజియంలు వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. 2010లో 98 దేశాలు, 2011లో 100 దేశాలు, 2012లో 129 దేశాలలో 30,000 మ్యూజియంలు ఈ వేడుకలో పాల్గొన్నాయి. 2011లో ఈ దినోత్సవ అధికారిక పోస్టర్ 37 భాషలలోకి అనువదించబడింది. 2012 నుండి ఈ సంఖ్య 38కి పెరిగింది.

# నేరస్తులను గుర్తించేందుకు నయా టెక్నాలజీ

వరంగల్, మే 17, రాష్ట్రంలో పెరిగిపోతున్న నేరాలను కట్టడి చేయడంతో పాటు నేరస్తులను గుర్తించడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టింది. గతంలో ఉన్న ఫింగర్ ప్రింట్ టెక్నాలజీని అప్ గ్రేడ్ చేస్తూ కొత్తగా ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పీఐ) సిస్టంను అందుబాటులోకి తెచ్చింది.దేశంలోనే తొలిసారి తెలంగాణ పోలీసులు నేరస్తుల్ని గుర్తించడానికి కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. క్రిమినల్స్‌ను గుర్తించేందుకు ఆటోమేటెడ్ మల్టీ మోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు.ఆధునిక సాంకేతిక వ్యవస్థతో నేరస్తులను సులభంగా, వేగంగా గుర్తించవచ్చని పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఈ విధానాన్ని మొదట పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో కొన్ని సెలెక్టెడ్ స్టేషన్లలో అమలు చేశారు. అది సక్సెస్ కావడంతో విడతల వారీగా అన్ని స్టేషన్లలో వినియోగంలోకి తెచ్చేలా కసరత్తు చేస్తున్నారు.రాష్ట్రంలో దొంగతనాలు, మర్డర్లు, దాడులు.. ఇలా వివిధ రకాల నేరాలు జరిగినప్పుడు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఫింగర్ ప్రింట్స్ సేకరించేవారు. అక్రెడీ వారి వద్ద భద్రపరిచి ఉన్న ఫింగర్ ప్రింట్స్ తో వాటిని సరిపోల్చి చూసేవారు.కొన్ని సందర్భాల్లో నిందితులను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. దీంతోనే తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పీఐ) సిస్టంను అందుబాటులోకి తెచ్చారు. ఈ విధానంలో నేరస్తుల ఫింగర్ ప్రింట్స్ తో పాటు ఇక నుంచి ఐరిస్, ఫేస్, ఫుట్ ప్రింట్స్ (పాద ముద్రలు) కూడా సేకరించి ప్రత్యేక డేటాబేస్ లో భద్రపరుస్తారు.రాష్ట్రంలో ఎక్కడైనా రాబరీలు, హత్యలు, ఇతర అఘాయిత్యాలు జరిగినప్పుడు నేర పరిశోధనలో భాగంగా అనుమానితుల ఫింగర్ ప్రింట్స్, ఐరిస్, ఫేస్, ఫుట్ ప్రింట్స్ ను సేకరించి, డేటా బేస్ లో ఉన్న ప్రింట్స్ తో పోల్చి చూస్తారు. దీంతో నేర పరిశోధనతో పాటు నిందితులను గుర్తించడం ఈజీ అవుతుందని పోలీసులు చెబుతున్నారు.

**దేశంలోనే తొలిసారి**

ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పీఐ) సిస్టం దేశంలో ఎక్కడా అమలులో లేదు. పారిస్ లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ విధానాన్ని వినియోగిస్తుండగా, అదే తీరుగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగాన్ని అప్ గ్రేడ్ చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు.అక్కడ నేరస్తులను గుర్తించేందుకు ఈ సిస్టం ఎంతగానో ఉపయోగపడుతుండగా, దేశంలో తొలిసారి తెలంగాణలో అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు తెలంగాణలో మొదట నాలుగు స్టేషన్లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ సిస్టంను అమలు చేశారు. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్ లో రెండు స్టేషన్లు, సిద్దిపేట కమిషనరేట్ లో ఒకటి, వరంగల్ కమిషనరేట్ లోని హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఈ సిస్టంను అమలు చేసి పరీక్షించారు.ముందుగా ఆయా స్టేషన్ల సిబ్బందికి ట్రైనింగ్ కూడా ఇచ్చారు. అనంతరం వారు వివిధ నేరాలు జరిగినప్పుడు ఈ ఏఎంఎఫ్పీఐ సిస్టంను వినియోగించి సక్సెస్ అయ్యారు. దీంతో ఈ సిస్టంను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు.తెలంగాణ పోలీసులు ఈ ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీని దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు స్టేషన్లలో ఈ విధానం సక్సెస్ కాగా.. ఇప్పుడు విడత వారీగా రాష్ట్రమంతటా ఈ సిస్టంను విస్తరించేందుకు కసరత్తు చేస్తున్నారు.ఫస్ట్ ఫేజ్ లో భాగంగా వరంగల్ కమిషనరేట్ లోని తొమ్మిది స్టేషన్లలో ఈ సిస్టంను వినియోగించేందుకు ఏర్పాట్లు చేశారు. వరంగల్ సెంట్రల్ జోన్ పరిధిలోని ఆరు స్టేషన్లు, ఈస్ట్ జోన్ లో రెండు, వెస్ట్ జోన్ లో ఒక స్టేషన్ ను ఎంపిక చేసి, మొదట వాటిలో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.తెలంగాణ ఫింగర్ ప్రింట్ వింగ్ నుంచి ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టంకు సంబంధించిన పరికరాలు వరంగల్ కమిషనరేట్ కు చేరుకోగా.. వాటిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత ఫింగర్ ప్రింట్ విభాగం సిబ్బందికి అందజేశారు.ఇప్పటికే వరంగల్ కమిషనరేట్ సిబ్బందికి ఈ సిస్టంపై పూర్తిస్థాయిలో శిక్షణ అందించామని, ఇకపై నేరస్తులను పట్టుకోవడం మరింత సులువు అవుతుందని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ వివరించారు.



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** శనివారంనాడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ట్యాంక్ బండ్ వద్ద తిరంగ ర్యాలీ లో పాల్గొన్న ,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బోడిగా రమాదేవి, రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళా మోర్చా అధికార ప్రతినిధి కుందనం లత శ్రీ , శ్రీలత మరియు బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మరియు మన ఐక్యత చాటడానికి, తెలంగాణ బిజెపి ఆధ్వర్యంలో హైదరాబాద్లోని ట్యాంక్బండ్ వద్ద ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు.

# అధికారులపై మంత్రులు గుర్రు...

హైదరాబాద్, మే 17,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులకు, ఉన్నతాధికారులకు మధ్య అంతగా పొసగడంలేదన్న వార్తలు విన్పిస్తున్నాయి. మంత్రులు, అధికారుల మధ్య ఎక్కడా సమన్వయం కుదరడంలేదన్న వార్తలు ఇప్పుడు సచివాలయ వర్గాల్లో హాట్ టాపిగ్గా మారాయి. మంత్రుల సూచనల మేరకు పని చేయాల్సిన ఉన్నతాధికారులు నిబంధనల సాకుతో వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది.పదిమంది మంత్రుల్లో మెజారిటీ మంత్రులకు ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయన్న గుసగుసలు సచివాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయ్..మంత్రులుగా ఉన్న తమ మాట కూడా తమ శాఖ అధికారులే వినకపోతే ఇంకెవరి మాట వింటారంటూ అమాత్యులు ఫైర్ అవుతున్నారట. మంత్రులు-అధికారులు పాలు, నీళ్లలా కలిసిపోయి పరిపాలనను పరుగులు పెట్టించాల్సింది పోయి?ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఇద్దరి మధ్య గ్యాప్ రోజు రోజుకి పెరిగిపోతుందట.దీంతో కొంతమంది మంత్రులు..తమ తమ పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులపై ఏకంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు కూడా చేసినట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాలు, వాటి అమలు కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమ పథకాలపై, పాలనలో తమ మార్కు వేసుకునేలా మంత్రులు పావులు కదుపుతున్నా అధికారులు మాత్రం..అమాత్యుల ఆదేశాలను ఎక్కడికక్కడ బ్రేకులు వేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయా శాఖల్లో గుస గుసలు విన్పిస్తున్నాయి.ప్రభుత్వ ప్రాధాన్యతలు ఒకటైతే అధికారుల ప్రాధాన్యతలు మరోలా ఉంటుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తుందన్న చర్చ సచివాలయవర్గాల్లో జరుగుతోంది. ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్ కనీసం సంబంధిత మంత్రి సీతక్కకి సమాచారం ఇవ్వకుండా టెండర్లను రద్దు చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. ఈ విషయం తెలిసిన మంత్రి సీతక్క?సదరు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే ఆది తనకు సంబంధం లేదని .. పై అధికారులు నిర్ణయం తీసుకున్నారంటూ సదరు అధికారి చెప్పినట్లు తెలిసింది . ఇక టూరిజం పాలసీ విషయంలోను సంబంధిత శాఖ మంత్రికి తెలియకుండానే పాలసీలో మార్పులు చేయడంతో పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశాఖ ఉన్నతాధికారిపై అసహనం వ్యక్తం చేశారనే టాక్ అప్పట్లో వినిపించింది .. అటు ఎక్సైజ్ శాఖలోనూ నిబంధనలను బూచిగా చూపిస్తూ అధికారులు మంత్రి మాట వినడం లేదట .. ఇక ఆర్ ఢఅండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల కొన్ని పనులను చేసిపెట్టాలని ఆదేశించినా సదరు ఉన్నతాధికారి ఆ పనులు చేయడం సాధ్యంకాదని మంత్రి ముందే స్పష్టం చేశారట.ఫలానా పని చేయాలని తాను చెప్పినా అధికారి సాధ్యంకాదని చెప్పడంతో మంత్రి సైతం సైలెంట్ గా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. ఇక ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తన శాఖల పరిధిలోని ఓ ఉన్నతాధికారికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలన్నా .. ఆయన ఎప్పుడు ఎలా రియాక్ట్ అవుతారో అర్థం కాక తల పట్టుకుంటున్నారట ? అటు ఇరిగేషన్ శాఖలో కూడా ఉన్నతాధికారి వ్యవహరించిన తీరు గతంలో చర్చనీయాంశంగా మారిందట.సదరు అధికారి కి మంత్రి కాల్ చేసినా రెస్పాండ్ కాకపోవడం అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది .. ఇదంతా ఒక ఎత్తైతే మరికొందరు మంత్రులు తమ శాఖ అధికారులకు ఇతర మంత్రులెవరూఎలాంటి ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారట .. దేనితో ఆయా శాఖలా ఉన్నతాధికారులెవరూ ఇతర మంత్రుల కాల్స్ కూడా అటెండ్ అవ్వడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి

మంత్రులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే అప్పుడప్పుడూ సమస్యలు పరిష్కరం కావడంలో కొంత జాప్యం జరుగుతుంటుంది. కానీ అధికారులు, మంత్రుల మధ్య అసలు సమన్వయమే లేకుండా వ్యవహరిస్తుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా కొంతమంది ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరుతో అమాత్యులు కూడా వారి తీరుపై ఎలా వ్యవహరించాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.అంతేకాదు?తమ తమ పేషీల్లో కొన్ని ఫైల్స్ క్లియరెన్స్ కూడా తమ అనుమతి, ప్రమేయం లేకుండా నేరుగా సీఎంవో కార్యాలయంతోనే కొందరు అధికారులు సంప్రదిస్తు క్లియర్ చేసుకోవడంపైన కూడా మంత్రులు తీవ్ర ఆగ్రహం తో తమలో తామే గింజుకుంటున్నారట.తమ పేషీల్లోనే పనిచేస్తూ తమకే తెలియకుండా నేరుగా సీఎంవో ఆఫీసు నుంచే ఉన్నతాధికారులు పనిచేస్తుండడాన్ని అమాత్యులు జీర్ణించులేకపోతున్నారట.. ఓ మంత్రి పని తీరుపై ఫిర్యాదులు రావడంతో ఆ శాఖ ఫైల్స్ ను సీఎం రేవంతే నేరుగా పరిశీలిస్తున్నారన్న టాక్ సచివాలయవర్గాల్లో కలకలం రేపుతోంది ? అయితే తమ తమ శాఖలపై అమాత్యులు పట్టు సాధించకపోవడంతోనే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. ఏదేమైనా ఈ వ్యవహారం మాత్రం సచివాలయం లో తీవ్ర చర్చకు దారితీస్తుందిమరి ఇప్పటికైనా మంత్రుల పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులు మినిస్టర్స్ ఆదేశాలను పాటిస్తారా? లేక ఎప్పటిలాగే డోంట్ కేర్ అనే రీతిలోనే ఉంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మంత్రుల మాట వినని అలాంటి ఉన్నతాధికారులపై సీఎం రేవంత్ ఎలాంటి స్టెప్స్ తీసుకోబోతున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై నిప్పులు చేరిగిన మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ శాసనసభ్యుడు నడిపల్లి దివాకర్ రావు నివాసం వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూనేను ఎం ఎల్ ఏ గా ఉన్నప్పుడు మంచిర్యాల నియోజకవర్గంలో అభివృద్ధిలో భాగంగా ఎన్నో పనులు జరిగాయి అందులో మంచిర్యాల కి గుండెకాయ లాంటిది మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జి 2018లో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 164 కోట్ల రూపాయలతో బ్రిడ్జి మంజూరు చేయడం జరిగింది మంజూరు చేసిన బ్రిడ్జికి టెండర్ ప్రక్రియ స్థల సేకరణ అగ్రిమెంట్ మట్టి పరీక్షలు కూడా పూర్తి కావడం జరిగింది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ మారిన తర్వాత మంచిర్యాలలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల ప్రజల మీద ఉన్న కోపంతో ద్వేషంతో ఈర్ష్యతో ఈ బ్రిడ్జి పూర్తయితే మంచిర్యాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది నాకు పేరు వస్తుంది అని దురాలోచనతో ఆ బ్రిడ్జ్ ను మారుస్తూ ఆ బ్రిడ్జి కి బదులుగా ప్రత్యామ్నాయ రోడ్ గా లక్ష్మీ టాకీస్ నుండి అమరవీరుల స్తూపం నుండి రాళ్ల వాగు నుండి రంగపేట నుండి పాత మంచిర్యాల ఆర్ ఒబి రోడ్డు వరకు ఈ మధ్యకాలంలో మార్చబడింది

మేము తీసుకొచ్చి నిధులు మార్చడం కాకుండా మేము తెచ్చిన పనులు యధావిధిగా చేసుకుంటూ మంచిర్యాల అభివృద్ధికి నిధులు తేవాల్సిన మీరు తెచ్చే నిధులను పేరు మార్చి దారులు మళ్లించడానికి ప్రజలందరూ గమనిస్తున్నారు అని అన్నారు.

అలాగే మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జి ఎంతో ప్రాధాన్యత గల బ్రిడ్జి ఒక్కసారి ఆ బ్రిడ్జి మీద నుండి కరీంనగర్ కి వెళితే 18 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది అని ఎందరో సంతోషపడ్డారు కానీ ప్రతి ఒకరికి ఆ సంతోషం లేకుండా చేసిన ఏకైక వ్యక్తి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈ బ్రిడ్జి ను పక్కదారి పట్టించి మంచిర్యాల ప్రజలకు అన్యాయం చేసిన వాడిగా చరిత్రలో నిలిచిపోతా వని అన్నారు.

మంచిర్యాల ప్రజలకి ఎంతో ప్రాధాన్యత గల ఉపయోగపడే ఈ బ్రిడ్జిని ఈ విధంగా చేయడాన్ని మంచిర్యాల లోని మేధావులు విద్యార్థులు వ్యాపారస్తులు అందరూ ఒకసారి గమనించాలి అని అన్నారు.

2028 లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే మంచిర్యాల ఎగిరేది గులాబీ జెండానే, 2028 ఎన్నికల తర్వాత నూటికి నూరు శాతం మంచిర్యాలకి గుండెకాయ లాంటి మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జిని మళ్లీ ఏదా స్థానంలో నిర్మిస్తామని అన్నారు.

అలాగే మహా ప్రస్థానం నిర్మాణంలో ఎన్నో అక్రమాలు చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 4 కోట్ల పనికి 11 కోట్ల బిల్లు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కి వచ్చిన ఎమ్మెల్యే పదవి బంగారు బాతు లాగా కనిపిస్తుంది మహాప్రస్థానం మొదటగా నాలుగు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని ప్రకటించి తర్వాత దానిని 11 కోట్లగా మార్చడం జరిగింది. మహాప్రస్థానానికి 4 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి 11 కోట్ల రూపాయలు దండుకోవడానికి ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారు అందులో భాగంగా ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు కట్టకుండా మంచిర్యాల గోదావరి నుండి అడ్డగోలుగా ఇసుక మట్టి అక్రమ రవాణా చేసి మహాప్రస్థానంలో పోయడం జరిగింది ఆ మట్టి పోసిన టిప్పర్ల యజమానికి ఇసుక మట్టి బయట అమ్ముకునే విధంగా అతనికి వసతులు కల్పించి ఆ ప్రస్థానంలో ఇసుక మట్టి పోయడం జరిగింది ఇలా చెప్పుకుంటూ పోతే మహాప్రస్థానంలోనే చాలా పెద్ద అవినీతి జరుగుతుందని అర్థమవుతుంది మహాప్రస్థాన నిర్మాణంపై విచారణ జరిపి స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ అండతో అవినీతికి సహకరించిన అధికారులపై పాల్పడిన వ్యక్తులపై తగులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహాప్రస్థానం నిర్మించిన భూదాన్ భూమి కూడా ఒకప్పుడు నేను ( దివాకర్ రావు )2014 లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అక్రమార్కుల నుండి ఈ భూదాన్ భూమిని కాపాడి ప్రభుత్వానికి అప్పజెప్పిన భూమి అని గుర్తు చేశారు.

ఆ భూమిని 8 మంది తలో మూడు ఎకరాల చొప్పున కబ్జా కి కుట్ర చేశారు అని అన్నారు.

ఇప్పుడు మీరు నిర్మించిన స్మశాన వాటికను అక్కడ నిర్మించడం వల్ల దాన్ని చుట్టుప్రక్కల ఉన్న 24 ఎకరాల భూమి నిరుపయోగంగా అయ్యింది ఈ మహాప్రస్థానంలో దాన సంస్కారాలు చేసినప్పుడు అటుగా పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు స్మశాన వాటిక నుండి వచ్చి పొగ మీదగా రాకపోకలు కొనసాగించాలి అదేవిధంగా పుష్కర ఘాటు మీదకు దేవాలయాల మీదకు ఇళ్ళ మీదకు కూడా స్మశాన వాటిక నుండి పొగ వస్తుంది అని అన్నారు..

ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గోదావరి నది ఒడ్డున కొనుగోలు చేసిన భూమిలో స్మశాన వాటిక నిర్మిస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుంది.కానీ అక్కడ స్మశాన వాటిక నిర్మిస్తే దివాకర్ రావు గారికి పేరు వస్తుందని అక్కస్సుతో అక్కడి భూమిలో నిర్మించలేదు అని అన్నారు.మహాప్రస్థానం నిర్మించే స్థలం ఎవరికి నచ్చలేదు ఆఖరికి భగవంతునికి కూడా ఇష్టం లేదు మంచిర్యాల ప్రజల ఆ ఇష్టంతో నిర్మించే ఆ మహా ప్రస్థానం వద్ద ఒక అమాయ యువకుడు 31-01-2025 రోజున కరెంట్ షాక్ తో మరణిస్తే ఆ విషయాన్ని కూడా బయటకు రాకుండా చేశారు.

అలాగే మంచిర్యాల మహాప్రస్థానం ప్రభుత్వ నిర్మాణం కాబట్టి దానిని ప్రభుత్వమే మెయింటైన్ చేయాలి కానీ స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మహాప్రస్థానం మెయింటెనెన్స్ పేరు నెపంతో వ్యాపారస్తుల నుండి కుల సంఘాల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు కావున మహానప్రస్థానం మెయింటెనెన్స్ ప్రభుత్వానిది కాబట్టి మంచిర్యాల జిల్లా కలెక్టర్ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇది ప్రభుత్వ పరంగానే మెయింటైన్ చేయాలని మెయింటైన్ చేస్తున్నట్లు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు నాయకులు పాల్గొన్నారు.

## నెంబర్ లేని వాహనాలు సీజ్

కాకినాడకాకినాడ నగరంలో నెంబర్ ప్లేట్ లేని 80 ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీసులు ఆకస్మిక దాడులు చేసి స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా తిరగరాదని అలా తిరిగిన ఎడల నేరం అవుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలియజేశారు.. ఈ దాడుల్లో ట్రాఫిక్ సిఐలు రమేష్, రామారావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు...

## ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు



గచ్చిబౌలి ప్రపంచ సుందరి పోటీల్లో భాగంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న స్పోర్ట్స్ ఫైనల్స్ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,

మిస్ వరల్డ్ ఫౌండర్ జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఎంపీ, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాల, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం హనుమంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హాజరైన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు, క్రీడాకారులు తాంగ్ -త మార్షల్ ఆర్ట్స్ , రోలర్ స్కేటింగ్ ప్రదర్శన చేశారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు చేశారు. తరువాత బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు.

# వరి కొనుగోలు కేంద్రంలో తూకాల మోసం రెండు వెయింగ్ మెషిన్లు సీజ్

సంగారెడ్డి జిన్నారం మండలంలోని వరి కొనుగోలు కేంద్రాన్నితూనికలు, కొలతల శాఖ అధికారి అనిల్ కుమార్ తనిఖీలు చేసారు. వడ్లు తూకం చేయగా 1క్వింటాల్ కి సుమారు రెండు కిలోల వడ్లు తక్కువగా వస్తున్నాయని నిర్ధారించారు. ఐకెపి కొనుగోలు కేంద్రలా నిర్వాహకులపై కేసు నమోదు చేసారు. తూకంలోని అవకతవకలు పరిశీలించి రెండు తూకాలను (వేయింగ్ మిషన్స్) ను సీజ్ చేసారు. తరువాత జిన్నారం ఐకేపి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న మోసలపై విషయం తెలుసుకొని డీఆర్డీఓ పీడీ జ్యోతి కుడా అకస్మాత్తుగా తనిఖీలు జరిపారు

క్వింటాలకు 8 కిలోల దాన్యం అదనంగా వసూళ్లు చేస్తూ సరైన సమయానికి తూకం పెట్టడం లేదంటూ అధికారుల ముందు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐకేపి కేంద్రంలో జరుగుతున్నా మోసలపై ఐకేపీ సిబ్బందిపై షాకాజ్ నోటుసులు జారీచేస్తూ,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఆర్డీఓ పీడీ జ్యోతి అన్నారు

# రెక్కాడితే డొక్కాడనోళ్ళం ఈ ఖరీదైన చదువు”కొనలేం”

**ప్రాథమిక విద్యకే లక్షలాది ఫీజులు**

**ప్రైవేట్ బడుల్లో నామమాత్రపు సౌకర్యాలు**

**ఫీజులు తగ్గించాలంటు తల్లిదండ్రుల వేడుకోలు**

**చేష్టలుడిగి చూస్తున్న విద్యాశాఖ అధికారులు**

**ప్రైవేట్ దోపిడీపై చర్యలకు వెనకాడుతున్న పాలకులు**

ఒక పేద వాడు నెల అంతా కష్టపడి గొడ్డు చాకిరి చేస్తే పట్టుమని 10000 దాటని సంపాదనతో ఇటు ఇల్లు గడపడమా? అటు పిల్లలను చదివించడమా అని నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ఒకనాడు 300 పెడితే ఇంటికి సరిపడా నెల గాసమంతా వచ్చేది, కానీ నేడు పెరిగిన ధరల వల్ల నెల అంతా కష్టపడి సంపాదించిన జీతంలో సగానికి పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వాలు సర్కారు విద్యను నిర్లక్ష్యం చేయడంతో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. వారు ఆడిందే ఆట, పాడిందే పాటగా తయారైంది. ప్రాథమిక విద్యకి లక్షలాది రూపాయల ఫీజులను తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తుండడం నేడు తెలుగు రాష్ట్రాల్లో కనబడుతోంది. ఒక పూట ఉపవాసం ఉన్నా పర్వాలేదు కానీ, తమ పిల్లలను ప్రయోజకులను చేయాలనే ఆకాంక్షలతో తల్లిదండ్రులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రైవేట్ బడులకే పంపిస్తున్నారు. దీన్నే ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ పాఠశాలలు కనీస తరగతి గదులు, మరుగుదొడ్లు, ఆట స్థలాలు ఇలా కనీస సౌకర్యాలు కల్పించకుండా, అర్హత గల స్టాఫ్ ను నియమించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అక్కడక్కడ తల్లిదండ్రులు నిలదీస్తున్నప్పటికీ వారిని తేలికగా తీసుకుంటూ వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చేసుకుంటున్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు అక్కడక్కడ వీరి అనారోగ్యకర పోకడలకు అడ్డు కళ్లెం వేయడానికి ప్రయత్నాలు చేస్తున్న వారినీ మచ్చిక చేసుకుని వారి అక్రమ సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్నారు. అక్కడక్కడ కొన్ని విద్యార్థి, ప్రజా సంఘాలు సైతం ప్రైవేట్ యాజమాన్యాలపై రాజీలేని ఉద్యమాలు కొనసాగిస్తున్నారు. ఇలా గట్టిగా ఉద్యమస్తున్న ప్రాంతాల్లో, విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు దాసోహం అంటున్నారు. దీంతో అక్రమార్కులపై చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులే చేష్టలుగి అస్త్ర సన్యాసం చేస్తే మా గోడు చెప్పుకునేది ఎవరికని తెలుగు రాష్ట్రాల్లోని నిరుపేద తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రవేట్ స్కూల్ యాజమాన్యాల దోపిడి బహిరంగ రహస్యమే అని చెప్పవచ్చు. ఈ బహిరంగ దోపిడికి ప్రతిఫలంగా, ప్రతి ఏటా వందల కోట్ల రూపాయలు వారి జేబులు నింపుకుంటున్నారని చెప్పవచ్చు. ఈ తతంగమంతా అధికారంలో ఉన్న అన్ని ప్రభుత్వాలకు తెలిసినప్పటికీ , ప్రభుత్వాలు సైతం వారిని ఏమి చేయలేక చేష్టలుడిగి చూస్తుందని చెప్పవచ్చు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాల్లోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా, వారికి చిత్తం వచ్చినట్లుగా ఫీజుల పట్టికలను తయారు చేయించుకోకుండా, ప్రభుత్వ అధికారులతో ఒక కమిటీని వేసి ఫీజులను నిర్వహించాలని రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## విద్యుత్ లైన్లు తెగిపడి అగ్ని ప్రమాదం

వరంగల్ రాయపర్తి మండలం మైలారం శివారు చక్రు తండాలోని 11 కేవీ కరెంటు వైర్లు తెగిపడి తండావాసుల నివాస సముదాయాల మధ్య మంటలు చెలరేగాయి. శనివారం తెల్లవారుజామున ఈదురుగడుపులతో కూడిన మోస్తరు వర్షానికి ఘటన జరిగింది. 11 కేవీ లైన్లు ప్రమాదకరంగా వున్నాయి తొలగించండి అని ఏప్రిల్ 19 తారీఖునే విద్యుత్ అధికారులకి తండా వాసులు పిర్యాదు చేసారు. ఇప్పటివరకు స్పందించని విద్యుత్ అధికారులపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గాలి వానకు పుష్కరాల పందిళ్లు ధ్వంసం

జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో గాలివాన బీభత్సం సృష్టించింది. శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి సరస్వతి ఘాటు వద్ద ఏర్పాటుచేసిన చలవ పందిళ్లు, టెంట్లు నేలకొరిగాయి. ఫ్లెక్సీలు ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సరస్వతి ఘాటుకు చేరుకొని పరిస్థితులను పరిశీలించారు.

# మృతి చెందిన తల్లి గోవు చుట్టూ తిరిగిన లేగదూడ



భద్రచలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పుణ్యక్షేత్ర పట్టణంలో వెంకటేశ్వర కాలనీలో నిండు చూడుతో ఉన్న ఓ గోవు జన్మనివ్వడానికి ముందే మాయ బయటికి రావడంతో రెండు రోజులుగా తీవ్ర అస్వస్థకు గురై ఓ లేగదూడకు జన్మనిచ్చింది. జన్మనిచ్చిన కొద్ది గంటలకే తల్లి గోవు మృతి చెందడంతో లేగదూడ అంబా అని తల్లడిల్లుతూ తన తల్లి శవం చుట్టూ తిరుగుతున్న దృశ్యం చూపరులను కన్నీరు పెట్టించింది. వెంటనే స్పందించిన కాలనీ వాసులతో పాటు వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు మృతి చెందిన గోవును శుద్ధి చేసి ఊరేగింపుగా గోదావరి వొడ్డుకు చేర్చి సమాధి చేసి మానవత్వాన్ని



చాటుకున్నారు. తల్లిని విడవకుండా అంబా అంబా అని లేగ దూడ తన తల్లి తో పాటు స్మశాన వాటిక వరకు వెళ్లి శ్రాశోక్తం గా దహన సంస్కారాలు నిర్వహించారు ఆ గోవు పిల్ల పిలిచే పిలుపులకు స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.

# మిస్టరీ హత్య కేసును చాకచక్యంగా చేధించిన వేదాయపాలెం పోలీసులు

నెల్లూరు మే 6న హత్యకు గురైన గొల్లపల్లి చిన్నయ్య కేసును వేదాయపాళెం పోలీసులు ఎంతో చాకచక్యంగా చేధించారు. ఫైనాన్షియల్ గొడవలు కారణంగానే చిన్నయ్యని సరస్వతి వెంకటేశ్వర్లు హత్య చేసినట్లు ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడించారు.గొల్లపల్లి చిన్నయ్య అలియాస్ చిన్నను సరస్వతి వెంకటేశ్వర్లు హత్య చేసినట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. మృతుడు ప్రభుత్వ ఉద్యోగస్తులకు లోన్లు ఇప్పిస్తూ, ఫైనాన్స్ వ్యాపారం చేసేవారన్నారు. ముద్దాయి పేరు మీద తీసుకున్న లోను నగదుతో వ్యాపారం చేద్దామని మోసం చేయడం, ఇఓఎలను మృతుడు కట్టకుండా హేళనగా మాట్లాడడంతో పథకం ప్రకారమే చిన్నయ్యని హత్య చేసినట్లు విచారణలో రుజువైందన్నారు. మిస్టరీ హత్య కేసును చాకచక్యంగా చేధించిన వేదాయపాలెం పోలీసుల్ని ఆయన అభినందించి రివార్డులు అందచేశారు. నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ లో నిందితుడు వెంకటేశ్వర్లును మీడియా ఎదుట హాజరుపరచి కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వెల్లడించారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డి భూముల్లో సర్వే

కుత్బుల్లాపూర్ జీడిమెట్ల గ్రామం సుచిత్ర సెంటర్ లో గల సర్వే నెంబర్ 82 లో కొర్ట్ ఆదేశాలు తో భూమి సర్వే చేసారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అతడి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు సేరి శ్రీనివాస్ రెడ్డి ఽ అదర్స్ కి చెందిన 1.27 ఎకరాలో జిల్లా రెవెన్యూ అధికారుల భూసర్వే జరిగింది.గత యేడాది (19 ఓజీఎ 2024) న ఇదే సర్వేనంబర్ లో మా జాగా కబ్జా చేశారని (మల్లారెడ్డి,రాజశేఖర్ రెడ్డి) లపై సేరి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి పేట్ బషీరాబాద్ పి.యస్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. అప్పటి వ్యవహారంలో ఇదే సర్వే నెంబర్ 82లో కోర్టు తీర్పుమేరకు ఈరోజు పోలీసుల భారీ బందోబస్తు మధ్య ఏడీ సర్వే నిర్వహించారు. పోలీసులు ఆ రహదారి లో భారీకేడ్స్ పెట్టి భద్రతను కట్టుదిట్టం చేసారు.

## చాదర్ ఘాట్ పీఎస్ పరిధిలో భారీ చోరీ

హైదరాబాద్ నగరంలోని చాదర్ ఘాట్ పోలీసుల పరిధిలో భారీ చోరీ జరిగింది. వ్యాపారి ఫహిముద్దీన్ ఇంట్లో చోరీ 75 తులాల బంగారు నగలు .రూ.2.50 లక్షల నగదు చోరీ అయ్యాయి. బాధితుడి భార్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఫహిముద్దీన్ శుక్రవారం రాత్రి ఇంట్లో తల్లిదండ్రులను ఉంచి ఆసుపత్రికి వెళ్లాడు. ఆ సమయంలో ఆగంతకులు ఇంటి వెనుక నుంచి లోనికి ప్రవేశించారు. ఫహిముద్దీన్ తల్లిదండ్రులు నిద్రిస్తున్న గదికి బయట నుంచి గొళ్లెంపెట్టారు. దర్జాగా ఇంట్లోకి ప్రవేశించి రాత్రి చాలా సేపు తిష్ట వేసారు నిందితులు. ఫ్రిడ్జ్ లో పండ్లు తిని బీరువాలో బంగారం.నగదు.ఇతర వస్తువులు చోరీ చేసారు. చోరీ అనంతరం నగలు నగదుతో ఉడాయించారు. తెల్లవారు జామున ఆసుపత్రి నుంచి ఇంటి వచ్చిన ఫహిముద్దీన్, దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు పిర్యాదు చేసాడు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి 10 వేల రూపాయలు అందజేత.



కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయానికి 10, 116 రూపాయలను గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్ శనివారం అందజేశారు. తనవంతుగా పెద్దమ్మ తల్లికి సహాయం చేయడం జరిగిందని శంకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లి శేఖర్, మబ్బు శంకర్, పిడుగు భీమలింగు, పిట్టల తిరుపతి, పిల్లి రాజు ,చెప్పాల సమ్మయ్య, చొప్పరి సది, పిడుగు స్వామి, చొప్పరి సంతు ,పిట్టల బాలకృష్ణ, చొప్పరి ఓదెలు, పిల్లి మల్లయ్య, పిట్టల సది పిల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన పరీక్షల నియంత్రణ అధికారి



మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని శనివారం శాతవాహన యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు పరీక్షా కేంద్రంలోని ప్రతి పరీక్ష హాలును సందర్శించి ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలో ఉన్న డిజిటల్ క్లాస్ రూమ్ లో, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ మొదలైన సౌకర్యాలు కలిగి ఉన్నాయని విద్యార్థులు ఈ కళాశాలలోని సౌకర్యాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ ను ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుంద, మానస, అబ్జర్వర్ స్వప్న బోధ నేతర సిబ్బంది సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇంకా ఎప్పుడు ఇస్తారు

### -ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



మంథని భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని గ్రామ సభలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు కానీ ఈ గ్రామంలో ఒక్క కూలి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఇంకెప్పుడు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ప్రశ్నించారు. శనివారం మంథని మండలం పోతారం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు నెలల తరబడి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చే కూలి కూడా పడడం లేదని ఉపాధి సమస్యల పరిష్కారానికి ఈనెల 20న మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ ఆర్ల సదానందంతో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# స్వర్ణలత కి డబుల్ బెడ్ రూమ్



హైదరాబాద్ కలెక్టరేట్ లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో రంగం చెప్పే అరుపుల స్వర్ణలత కి ఆమె కోరుకున్న ప్రదేశంలోని మారేడుపల్లి లో డబుల్ బెడ్ రూం పట్టాను మంత్రి పొన్నం ప్రభాకర్ అందచేసారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి తదితరలు పాల్గొన్నారు.

## మలేషియాలో బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని

# -మంత్రి క్యాంపు కార్యాలయంలో హాసిని ని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



మంథని ఇటీవల మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మంథని కి చెందిన జపాన్ షిటోరియు కరాటే అకాడమీ విద్యార్థిని మెట్టు హాసిని 66 కేజీలు కథ విభాగంలో బంగారు పతకం, కుమితే విభాగంలో వెండి పతాకం సాధించగా శనివారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పతకాలు సాధించిన కరాటే విద్యార్థిని మెట్టు హాసిని ని, ఆమెకు కరాటేలో శిక్షణ ఇచ్చిన మాస్టర్ కావేటి సమ్మయ్య ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ మాట్లాడుతూ మలేషియాలో జరిగిన కరాటే పోటీలలో మెట్టు హాసిని బంగారు వెండి పథకాలు సాధించి మంథని పట్టణానికి పేరు తీసుకువచ్చిందని కొనియాడారు. మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కరాటే శిక్షకుడు కావేటి సమ్మయ్య శిక్షణలో మరింత మంది విద్యార్థులు అంతర్జాతీయ పోటీలలో పథకాలు సాధించాలని అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు వీరిని సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ ఖాన్, బండారి ప్రసాద్, మంథని సురేష్, గుండ రాజు,పర్షవేన మోహన్, అజీమ్ ఖాన్, వంగల తిరుమలేష్, గుంటిపల్లి సమ్మయ్య, ఎరుకల మధు, దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, మంథని శ్రీనివాస్, చంద్రు రాయమల్లు, ఊదరి లక్ష్మయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ గౌడ్, అక్కపాక సదయ్య, బజార్ మల్లేశం, కొండ మహేందర్, ఐటి పాముల సదానందం తో పాటు పలువురు పాల్గొన్నారు.

# దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే 'పుట్ట' గతులు ఉండవు

## రొంపి కుంట గ్రామాన్ని ఫైలెట్ ప్రాజెక్టు ఎంపిక చేసిన మంత్రి రాజకీయ బిక్ష పెట్టిన కుటుంబాన్ని విమర్శిస్తే సహించం.



కమాన్ పూర్, దుద్దిళ్ళ కుటుంబాన్ని పుట్ట మధు విమర్శిస్తే పుట్టగతులు ఉండవని రొంపి కుంట కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామం కాంగ్రెస్ నాయకులు శనివారం విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాదరావుతో ఓనమాలు నేర్చు కాంగ్రెస్ పార్టీతోనే జెడ్పిటిసి ఎంపీపీ అయ్యావని పేర్కొన్నారు. గత 16 నెలల్లో వేంపిగుంట గ్రామానికి 50 లక్షలు మంత్రి శ్రీధర్ బాబు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పరిపాలన కాలంలోనే అభివృద్ధి చెందుతూ వచ్చిందని, గత 16 నెలల కాలంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సంపూర్ణ సహారంతో రూ, 50 లక్షల నిధులు మంజూరయ్యాయని రొంపికుంట గ్రామ కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వెల్లడించారు.

మంత్రి శ్రీధర్ బాబు ప్రత్తిపాదనతోనే రొంపికుంట గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఫైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలోనే రొంపికుంట గ్రామంలో ఇందిరమ్మ గృహాలు 200లకు పైగా మంజూరు అయ్యాయన్నారు. ఇందులో ఇప్పటికే 50 మంది ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభించారని, ఇందులో కొంత మందికి మొదటి విడతగా రూ, లక్ష చొప్పున వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం కూడా జరిగిందన్నారు.రొంపి కుంట గ్రామ అభివృద్ధి కి మంత్రి శ్రీధర్ బాబు ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. దుద్దిల్ల కుటుంబంతోనే పుట్ట మధు రాజకీయంగా ఎదిగాడని నేడు వారి కుటుంబాన్ని విమర్శించే నైతిక హర్హత లేదన్నారు.పుట్ట మధు ఎమ్మెల్యే గా, జడ్పి చైర్మన్ గా పదవులు నిర్వహించిన పదేళ్ల కాలంలో రొంపికుంట గ్రామ అభివృద్ధి కి చేసింది శూన్యమన్నారు.

రొంపికుంటలో మరోమారు పుట్ట మధు మీటింగులు పెడితే.. పరిణామాలు వేరే విధంగా ఉంటాయని, ఇక పై దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

శ్రీధర్ బాబుకు మా రొంపికుంట గ్రామం పై ఉన్న మమకారంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించారు, పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టారు. ఊరు అభివృద్ధికి శ్రీధర్ బాబు ఆశీస్సులతో అభివృద్ధి పురోగతి సాధిస్తూ.. ముందుకు సాగుతుందని వెల్లడించారు.

మచ్చలేని నాయకుడుమంత్రి శ్రీధర్ బాబు.. అని కొనియాడారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారని, ఇప్పుడు గింజ కటింగ్ లేకుండా దాన్యం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, రైతు బరోసా.. అందిస్తున్నాం.. రైతులకు బోనస్ అందజేస్తున్నాం.. రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంతోషంగా ఉన్నారాన్నారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రొంపకుంట గ్రామ అభివృద్ధికి చేసిందేమిటో చెప్పగలరా.. మీ హయాంలో నయాపైసా అభివృద్ధి జరగలేదని వెల్లడించారు.

ఈ విలేకర్ల సమావేశంలో...

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల నరేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కట్కనీ రవీందర్, కట్కనీ నారాయణ, కోల నర్సాగౌడ్, కమ్మగోని మల్లయ్య గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, గుమ్మడి సతీష్, బాద్రపు శంకర్, చొప్పరి గట్టయ్య, తాళ్ళ లక్ష్మీనారాయణ, గుమ్మడి వెంకన్న, వడ్లకొండ అభి, గుమ్మడి రాజ్ కుమార్, కోల సత్తయ్య గౌడ్, వడ్లకొండ నర్సయ్య గౌడ్, పడాల మల్లేష్, పులిపాక మొండి, గన్నెవరపు నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం. ముస్తాబైన దేవాలయం.



కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిపల్లెలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం నుండి నుండి ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. 18న ఆదివారం రోజు 9 గంటల ఐదు నిమిషాలకు శ్రావణ నక్షత్ర యుక్త మిధున లగ్నమున పిల్లి పల్లెలో గల పెద్దమ్మ దేవాలయంలో వేద స్వస్తి శాంతి పాలెం ప్రతిష్ట సంకల్పం కలశ గౌరీ భూపతి పూజ స్వస్తి నిర్వహించడం జరుగుతుంది. అలాగే పుణ్య వాచకం పంచ గర్య పాశన రక్షాబంధనం యాగశాల ప్రవేశం నవగ్రహ వాస్తు క్షేత్రపాల సర్వతో భద్ర మండల దేవతా స్థాపనలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు మండల స్థాపనలు జలదివాసం హారతి పుష్పం నాలుగు గంటలకు మహాసనాపన స్థాపిత దేవతల ఆహ్వానములు గణపతి హోమం మూల మంత్ర పవనములు రుద్ర హోమం తదితర వాటిని నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఆరు గంటలకు కుంకుమ పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును. ఈనెల 19న జగదాంబ మూర్తి మంత్ర ప్రతిష్టాపన శాంతి హోమం మహా అన్న ప్రసన్న వితరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే జూన్ 1న ఆదివారం రోజున పోచమ్మ బోనాలు గావు బలి.

రెండో తేదీన ముదిరాజుల కుటుంబ సభ్యులకు మైల లు తీసుకొనుట ఊరు తిరిగే కార్యక్రమం అనంతరం రాత్రి పెద్దమ్మతల్లి ఒగ్గు కథ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మూడో తేదీన ఊరు పోచమ్మ లకు శుద్ధి నిర్వహిస్తారు. నాలుగో తేదీన పెద్దమ్మ బోనాలు పూల బాంధవులు తీస్తారు. ఐదున గురువారం రోజు బలి కార్యక్రమం మరియు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ముగింపు ఉంటుందని స్పష్టం చేశారు. కాగా ఆలయంలో వివిధ విగ్రహాల ను ఏర్పాటు చేశారు ఇందులో ధర్మరాజు భీముడు అర్జునుడు నకులు డు సహదేవుడు పంటి విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిషాపనకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు.

## బద్వేల్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్ నిర్వహించిన అధికారులు



బద్వేలు స్వర్ణాంధ్ర, స్వచ్ఛభారత్ లో భాగంగా శనివారం బద్వేలు ఆర్టీసీ బస్టాండులో స్వచ్ఛభారత్ చేపట్టిన ఆర్డీవో చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ వాకమళ్ళ వెంకట నరసింహారెడ్డి, ఆర్టీసీ డిఎం నిరంజన్, అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ ఫారెస్ట్ ఆఫీసర్ తో పాటు పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నెల్లూరు నగరం లో నేరాలు అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక గస్తీలు

### రాత్రి 10 గంటల దాటిన తర్వాత సరైన కారణం లేకుండా రోడ్లపై తిరిగితే చర్యలు

నెల్లూరు నగరం లో శుక్రవారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ స్వయంగా నైట్ బీట్లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, పోలీసులు సరైన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారా లేదా?నగరం లో వ్యాపార సముదాయాలు సమయ పాలన పాటిస్తూ వున్నారా లేదా అని ఆరా తీశారు...

నెల్లూరు నగర డిఎస్పి సింధు ప్రియా శుక్రవారం అర్ధరాత్రి నేర నియంత్రణ లో బాగంగా ప్రత్యేక పోలీసు బలగాలతో కలిసి నగరంలో పలుచోట్ల,ముఖ్యమైన జంక్షన్ల వద్ద,శివారు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇప్పటి కే నేరాలకు,నేరస్థులకు కేంద్ర బిందువుగా మారిపోయిన నెల్లూరు నగరాన్ని నేర రహిత నగరంగా మార్చే ప్రక్రియ లో భాగంగా జిల్లా ఎస్పీ జీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన నగర డిఎస్పి సింధు ప్రియా గత కొన్ని రోజులుగా నగరంలో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పెట్రోలింగ్ తనిఖీలు నిర్వహిస్తూ త్రిబుల్ రైడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ మత్తులో ఉన్న అనేకమందికి పోలీసు పవర్ చూపించారు. సింధుప్రియ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో సరైన కారణము లేకుండా రాత్రిపూట బైకుల్లో తిరుగుతూ సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆకతాయిలు ఈరోజు తమకు దొరకకపోయినా మరొక రోజు ఖచ్చితంగా దొరికి తీరుతారని అప్పుడు కచ్చితంగా పోలీస్ కౌన్సిలింగ్ ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా ఉన్నారు అనే విషయాలపై ఒకన్నేసి ఉంచాలని మొదటి బాధ్యత తల్లిదండ్రులదని, తాగి తల్లి తండ్రులు మాట వినని పిల్లలు గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నెల్లూరు నగరం లో ఆకతాయిలు తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని నగర డీఎస్పీ సింధు తెలిపారు. .

## జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్న సభ్యులకు ఐడి కార్డుల పంపిణీ



ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు చేసిన వాలెంటర్ లకు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఐడి కార్డులు, కిట్లను అందజేసిన ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మల్లయ్య. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ప్రమాద రూపంలో గాయపడిన 50 వేల రూపాయల బీమా, ప్రమాదంలో మరణించిన 5 లక్షల రూపాయల బీమాను పవన్ కళ్యాణ్ కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. 2025 సంవత్సరంగాను జూన్ నెలలో సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కనుక అభిమానులు, జనసేన కార్యకర్తలు జనసేన పార్టీ సభ్యుడిగా చేరి జనసేన పార్టీ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా తెలియజేశారు. ఆళ్ళగడ్డ నియోజవర్గం లో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకొని మరణించిన 5 మంది జనసేన కార్యకర్తల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు చొప్పున భీమాను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని తెలియజేశారు. 2024 సంవత్సరం గాను సభ్యత్వాలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన వాలంటరీలకు, సభ్యత్వం తీసుకున్న క్రియాశీల సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడ్వకేట్ చెన్నమ్మ, రాచంశెట్టి వెంకట సుబ్బయ్య, దేవా ఆంజనేయులు, భూమా మహేష్ రెడ్డి, బ్రహ్మేంద్ర కుమార్, కోటి , రాజారాం , రమణచారి, చైతన్య, కేశవ, గురుగు సుబ్బయ్య, ఫరూక్ భాష, బండి సుబ్బయ్య, ఆకుల సురేంద్ర, ప్రతాప్, రామయ్య, మైలారు శ్రీను, మహ్మద్ రఫీ, దవనం నరసింహ, లోకేష్ గౌడ్, సుధాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కడప జిల్లాలో 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు

బద్వేలు అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ విషయంలో నిబంధనలు అతిక్రమించారని జిల్లాలోని 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. గతంలో 20 ఏళ్ల కాలపరిమితితో అసైన్డ్ భూముల పై రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ చట్ట సవరణలు చేసిన విషయం తెలిసిందే. అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేయడంలో అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు రావడంతో ఉమ్మడి కడప జిల్లా జిల్లా రెవెన్యూ యంత్రాంగం విచారించింది. అప్పట్లో ఆయా మండలాల్లో పనిచేసిన తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అప్పట్లో తహసీల్దార్లుగా పనిచేసిన అనూరాధ (మైదుకూరు), వి.గంగయ్య (పోరుమామిళ్ల) మధుసూదన్ రెడ్డి (బద్వేల్), విజయకుమారి (వీఎన్‌పల్లె), లక్ష్మీనారాయణ (లింగాల), మహబూబ్ బాషా (సింహాద్రిపురం), గురప్ప (జమ్మ లమడుగు), ఉదయభాస్కర్ రాజు (పెండ్లిమర్రి), సువర్ణ (బి.మఠం), సరస్వతి (కమలాపురం) రామచంద్రుడు (కాశినాయన), వెంకటసుబ్బయ్య (వేముల), శంకర్రావు (వల్లూరు) లు షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు. ప్రధానంగా మైదుకూరు, లింగాల, బి.మఠం, జమ్మలమడుగు మండలాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు తెలిసింది.

## రక్తపోటు పై అవగాహన కార్యక్రమము



కమాన్ పూర్ ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి సంస్థ 8వ కాలనీ లో గల ఆర్జీ2 ఏరియా సెక్టార్ 3 డిస్పెంసరి నందు అవగాహన కార్యక్రమము నిర్వహించారు.

మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు రక్తపోటు రావడానికి గల కారణాలు అలాగే నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ విరివిగా వైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత సంబంధిత మందులను వేసుకోవాలని, నిత్య వ్యాయామం చేయడం,ఉప్పు సేవనాన్ని తగ్గించడం, ధూమపానం,మద్యపానం మానేయడం, ఆహారంలో కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం, క్రమంగా నిద్ర పోవడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం అలాగే ప్రతిరోజు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు 30 నిమిషాలు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, ధూమపానం మరియు మద్యపానం మానివేయడం వంటివి చేయాలని సూచించారు.ఈ సంవత్సరం 2025 నేపద్యం: రక్తపోటును ఖచ్చితంగా కొలవండి. నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి.ముఖ్య అతిథిగా హాజరైన డిజియం పర్సనల్‌డ అధికార ప్రతినిధి ఎస్ అనిల్ కుమార్ గారు సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ రూపొందించినకరపత్రాన్నివిడుదలచేసి అందరికీ అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డా. చంద్ర శేఖర్, డా. ఆదినారాయణ మరియు పార మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎదులాపురంలో సిపిఐ నేతల పర్యటన

ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్ , తాళ్ళేసేతండాలో సిపిఐ బృందం ఈరోజు పర్యటించింది. ఆయా ప్రాంతాలలో మున్నేటిపై చేపడుతున్న కేబుల్ బ్రిడ్జి, రోడ్డు వెడల్పులో భాగంగా ఇల్లు కోల్పోతున్న బాధితులను పరామర్శించారు. ఇల్లు కోల్పోతున్న వారికి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని, స్థలం కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలి అని సిపిఐ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధైర్య పడవద్దని సిపిఐ పార్టీ బాధితుల తరఫున అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. ఈ విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఇందులో భాగంగా బాధితులు సిపిఐ బృందానికి తమ గోడును వెల్లబోసుకున్నారు. కనీసం తమకు ఇంత నష్టం జరుగుతున్న ఒక్క మాట కూడా మాట్లాడకుండా తమ పని చేసుకుంటూ వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## తుంగతుర్తి కాంగ్రెస్ లో ఢిష్యూం..ఢిష్యూం

సూర్యాపేటజిల్లా తుంగతుర్తి లో కాంగ్రెస్ వర్గపోరు మరోసారి బయటపడింది. సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే లేకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారంటూ రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఘటనలో ఇద్దరి కి గాయాలు అయ్యాయి. సమాచారం తెలిసి పోలీసులు రంగ ప్రవేశం చేసి లాఠీ ఛార్జ్ చేసారు. లాఠీ చార్జ్ లో ఒకరి కాలు విరిగింది.

# ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా రైతుల ఖాతాలో నగదు జమ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 17:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ అదనపు జిల్లా కలెక్టర్ హరిప్రియ పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఓ.సుగుణ బాయి,ఆర్ డి ఓ ఉపేందర్ రెడ్డి,డి సి ఎస్ సి శ్రీనివాస్ రెడ్డి,డి సి ఓ వెంకట్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు తో కలిసి ఏదులాబాద్, మాదారం మరియు కీసర కొనుగోలు కేంద్రాలను తనికి చేయడం జరిగింది. కొనుగోలు కేంద్రాలను సందర్శించిన దాన్యం మరియు రవాణా వివరములు

ఇప్పటివరకు మేడ్చల్ జిల్లాలో 951 మంది రైతులనుండి 5056.560 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. దానికి గాను 4260.760 టన్నుల ధాన్యం ఇప్పటికే రైస్ మిల్లులకి తరలించడం జరిగింది. దానికి గాను జిల్లాలో కొనుగోలు చేసిన ధన్యనాన్ని 48 గంటలలోపు డబ్బులు జమచేయడం జరుగుతుంది. ఓ పి ఎం ఎస్ లో 360 మంది రైతుల వివరములు నమోదు కాగా 335 మంది రైతులకి ఆన్ లైన్ ద్వారా డబ్బులు వారి ఖాతాలో జమచేయడం జరిగింది.

కొనుగోలు కేంద్రం లలో ఇప్పటివరకు 225100 గోనెపంచులు సరఫరా చేయడం జరిగింది అందులో 126414 గోనెసంచులు వినియోగించుకోవడం జరిగింది మిగిలిన 98686 గోనెపంచులు కొనుగోలు కేంద్రంలో వున్నవి.

అదనపు జిల్లా కలెక్టర్ రైతులకు జాగ్రత్తలు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా రైతులు తేమ తాలు మరియు మట్టిపెడ్డలు లేని నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి రైతులను కోరడమైనది. ఈ విషయంలో రైతులను జాగ్రతపరచవలసిందిగా సంబంధిత ఎ ఇ ఓ లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన తేమ శాత్రం 17% లోపు ఉన్న ధాన్యం ని మాత్రంమే కొనుగోలు చేయడం జరుగుతుంది.

రాష్ట్ర వ్యాప్తంగా/జిల్లాలో కురుస్తున్న ఆకాల వర్గాల సమాచారాన్ని వెదర్ ఫోర్కాస్ట్ అప్ ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్డ్ ల ద్వారా రైతులకి సమాచారం ముందస్తుగానే తెలియపరచడం ద్వారా రైతులను అలర్ట్ చేయడం జరుగుతుంది. తద్వారా రైతులు తగుజాగ్రత్తలు ముందస్తుగ తీసుకోని తమ ధాన్యాన్ని తడవకుండా కాపాడుకావలెను. పాడి కాంట్రాక్టర్ కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్ కి రవాణా చేయడం కొరకు అదనపు వాహనాలకై %=ూ% అధికారిని సంప్రదించి తగినన్ని వాహనాలను సమకూర్చుకొని ధాన్యం రవాణా చేయవలసిందిగా పొడి కాంట్రాక్టర్ ఆదేశాలు జారీచేయడం జరిగింది. ప్రతి రోజు 400 టన్నుల ధాన్యం రైస్ మిల్లులకి రవాణా చేయడం జరుగుతుంది.

కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయునప్పుడు అవసరమైన టార్పాలిన్లు మరియు తూకం యంత్రాలు, తేమ మీటర్ లను తగు మొత్తంలో ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా మార్కెటింగ్ అధికారిని అదేశిచడం జరిగింది.

కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను ఏర్పాటు చేసి, దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మరియు వడ్లు దింపుకొను సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, త్రాగునీటి ఏర్పాటు చేయాలని మరియు ధాన్యం కొన్నవెంతనే ట్యాబ్ (ఆన్లైన్) లో రైతు వివరములు నమోదుచేయవలసిందిగా దాన్యం కొనుగోలు ఇన్చార్జిలకు ఆదేశాలు జారీచేయడం జరిగింది.

కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయునప్పుడు అన్ని సౌకర్యాలు రైతులకు ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా సహకార అధికారి చూసుకోవలెను.

జిల్లా అధికారులు వరి సేకరణ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవాంతరాలు రాకుండా చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు నాణ్యత ప్రమాణ ప్రమాణాలను అగ్రికల్చర్ వారు ధ్రువీకరించిన అనంతరం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడ కూడా ధాన్యం తడవలేదని మొలకలు రాలేదని సరైన తేమ వచ్చినప్పుడే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు

రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధులు (డెంగ్యూ) ప్రబలకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు చేపట్టాలి::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలి
పట్టణ/ గ్రామల్లో ఉన్న డ్రెయిన్ లు శుభ్రం చేయాలి
ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉంచాలి
ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలి
ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రై డే పాటించాలి
రాబోయే వర్షాకాలం సీజన్ సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -17: (ప్రజాబలం ప్రతినిధి)**రాబోయే వానాకాలం లో మన జిల్లాలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ (సీజనల్ వ్యాధులు) ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాబోయే వర్షాకాలం సీజన్ సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై %ూూ% ద్వారా అవగాహన కార్యక్రమమును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరుగకుండ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో మీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించాలని , అక్కడ నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్నా ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టి రాకుండా చూసుకోవడం ఉత్తమము అని కలెక్టర్ తెలిపారు. ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేయాలని, అనంతరం అక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని, ప్రతి మంగళ/ శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మత్తుకు గ్రామీణ ఉపాధి హామీ నిధులు వినియోగించుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి వారం నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించాలని, నీరు అధికంగా నిలువ ఉన్న ప్రాంతాల్లో కీటక నాశన/ యాంటీ లార్వా స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో , పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలచే అవసరమైన మేర ఆయిల్ బాల్ తయారుచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అక్కడ అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అధికారులు గ్రామాలను సందర్శించాలని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత , దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సభలలో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలు మరియు పట్టణాల్లో కరపత్రాలు, చెత్త సేకరణ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని, వైద్య సేవలు మరియు అనుమానితులనుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలని అన్నారు.జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాడైపోయిన భవనాలు, పాతబడిన భవనాలను తొలగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమం కింద నిల్వ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై



విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.గ్రామాల్లో పట్టణాల్లో ఫాగింగ్ యంత్రాల పనితీరును పరిశీలించి వాటిని బాగు చేసి రెగ్యులర్ ఫాగింగ్ నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత, జిల్లా పంచాయతీ అధికారి శరీఫుద్దీన్, ఎం.పీ.వో.లు, పంచాయతీ సెక్రటరీ లు సంబంధిత వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## హైపర్‌టెన్షన్ పై అవగాహన ర్యాలీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 17:**ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. హైపర్‌టెన్షన్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు స్థానికంగా ఒక ర్యాలీ కూడా చెప్పట్టారు. ఈ ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, నర్సులు, పాల్గొన్నారు.

తదుపరి ఈ కార్యక్రమంలో

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి పాల్గొని మాట్లాడుతూ,

నివారణకు అనుసరించవలసిన జీవనశైలిని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారం, నియమిత వ్యాయామం, ధూమపానం మానడం వంటి విషయాలపై ప్రాముఖ్యత వివరించారు.జిల్లాఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మల్లేశ్వరి గారు, "హైపర్‌టెన్షన్ లాంటి జీవనశైలి సంబంధిత వ్యాధులు మౌనంగా ఉండి, అనేక శారీరక సమస్యలకు దారి తీస్తాయి. వాటిని సమయానికి గుర్తించుకోవడం, నియంత్రణలో ఉంచుకోవడం చాలా అవసరం" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సి ఇ ఎ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గీతా గారు, సహాయ జిల్లా %జజూ% ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ గారు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్ గారు,కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రామాదేవి గారు సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం ఆర్ ఎఫ్,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 17 :** మంచిర్యాల నియోజకవర్గం లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ పి ఆర్ గార్డెన్ లో దండేపల్లి,లక్షెటిపేట మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులు 83 మంది లబ్దిదారులకు 83,09,628/- రూపాయల చెక్కులను మరియు సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు174 మంది లబ్ధిదారులకు 45,08,000/- రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేసిన మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తాజా మాజీ ప్రజాప్రతి నిధులు,నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు.

ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.
మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే కేసులు నమోదు.
డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిపార్సు.
గడిచిన నాలుగు నెలల్లో మద్యం సేవించి పట్టుబడిన 2161 మందికి జరిమానాలు, 43 మందికి జైలు శిక్షలు. ,జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్.,



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 17 (ప్రజా బలం ప్రతినిధి)**జిల్లా వ్యాప్తంగా గడిచిన నాలుగు నెలల్లో వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 2161 మంది మందుబాబులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి కోర్ట్ ద్వారా జరిమానాలు మరియు 43 మందికి జైలు శిక్షలు విధించడం జరిగింది.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహంచాలనీ హెచ్చరించారు.వాహనదారులు,రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుంది. పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది.మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి. ట్రాఫిక్ నియంత్రణపైన,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం,సూచనలు చేయడం అంతే కాక పాఠశాలలకు,కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో మమేకమై పాటించాల్సిన నియమాలు వివరించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# షీ-టీమ్స్, యస్-న్యాబ్,భరోసా ఆద్వర్యంలో ఉపాద్యాయులకు అవగాహన కార్యక్రమం

### మహిళలు మౌనాన్ని వీడి నిర్భయంగా ఫిర్యాదు చేయండి.
### ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.
### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 17(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి: జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పోక్సో అత్యాచార చట్టాల గురించి, యువత చెడు అలవాట్లకు కారణమైన మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై వివిధ పాఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాద్యాయిని, ఉపాద్యాలయులకు శనివారం నాడు సెయింట్ ఆర్నాల్డ్ ఉన్నత పాఠశాల, సంగారెడ్డి నందు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎస్పీ అన్నారు.

షీ-టీమ్స్...

మహిళల, బాలికల భద్రతకై షీ-టీం బృందాలు స్కూల్స్, కళాశాలలు, బస్ స్టాండ్ తదితర ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో నిరంతరం నిఘా వేస్తూ ఆకతాయిలకు చెక్ పెట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు మౌనాన్ని వీడి నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసేలా పిల్లలను ప్రోత్సహించాలని టీచర్స్ కు సూచనలు చేశారు. మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే జిల్లా షీ- టీం నెంబర్ 8712656772 కు కాల్ చేసి గాని వాట్స్ యాప్ ద్వారా గాని సమాచారం అందించాలని అన్నారు.

భరోసా...

18 సంవత్సరాలోపు బాల,బాలికల పై జరిగే లైంగిక వేధింపులను పోక్సో కేసులు గా పరిగణించడం జరుగుతుందని, పోక్సో, అత్యాచార కేసులలో భరోసా సిబ్బంది కేసు నమోదు మొదలుకొని బాధితురాలికి వెన్నంటి ఉంటూ వారిలో ధైర్యాన్ని నింపుతూ.. మెడికో లీగల్ సేవాలను అందించడం జరుగుతుంది అన్నారు. పిల్లల సెల్ ఫోన్ లకు భానిసలై ఇన్స్టాగ్రామ్,ఫేస్బుక్, వాట్స్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచితులతో పరిచయాలు ఏర్పడి పోక్సో అత్యాచారం వంటి కేసులకు దారితీసే అవకాశం ఉంటుందని, పిల్లల ఫోన్ వినియోగంపై నిఘా వుంచాలని, పోర్న్ సైట్ లకు దూరంగా ఉండేలా చూడాలని, పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని అన్నారు,



యస్-న్యాబ్...

(సంగారెడ్డి %-% నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్)జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలకు యస్-న్యాబ్ ను ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తూ గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపడం జరుగుతుంది అన్నారు,ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు అలవాటి పడి వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, వారు చెడు మార్గాలను అనుసరించకుండా బాల్యం నుండే మంచి మార్గంలో నడపాలని సూచించారు. తరుచూ పిల్లల అలవాట్లు, వారి స్నేహితులు వారు నివాసం ఉండే ప్రాంతాలను నిఘా ఉంచాలని, పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు గుర్తించినట్లైతే యస్-న్యాబ్ నెంబర్ 8712656777 కు కాల్ చేసి సమాచారం అందించవలసిందిగా సూచిస్తూ.. పిల్లల పట్ల పిల్లల తల్లిదండ్రులు ఏ విధంగా ఉండాలని, వారి ప్రవర్తనలో మార్పులను ఎలా గుర్తించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా ఉపాద్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు,ఈ అవగాహన కార్యక్రమంలో షీ-టీమ్స్, యస్-న్యాబ్ మరియు భరోసా సిబ్బంది ఉపాద్యాయిని, ఉపాద్యాయులను అవగాహన కల్పింస్తూ శిక్షణను ఇవ్వడం జరిగింది.

# కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి( మే17ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన అందోల్ గ్రామంలో, కొన్ని వందల సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన, శ్రీ రంగనాథ స్వామి ఆలయ జాతర ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం జరిగిన కళ్యాణోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, శ్రీ దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు, శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, మంత్రిని శాలువాలతో సన్మానించారు, ఆలయ నిబంధన ప్రకారం చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో, కళ్యాణోత్సవం నిర్వహించగా, రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, భక్తులు, పలువురు గ్రామ పెద్దలు, కలిసి వివిధ కార్యక్రమాల్లో మహిళలు, పురుషులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ.. బండి రమేష్



**కూకట్పల్లి (ప్రజబలం )మే 17:**కూకట్పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ కి చెందిన మహబూబ్ బాషా కి 60,000/- రూపాయల చెక్కు, ఫతేనగర్ కి కి చెందిన చంద్రశేఖర్ కి 60,000/- రూపాయల చెక్కు, బేగంపేట్ కి కి చెందిన అజయ్ కుమార్ కి 60,000/- చెక్కు అల్లాపూర్ కి చెందిన షేక్ దస్తగిరి కి60, 000/- చెక్కు, బాలనగర్ కి చెందిన విజయలత కి 51,000/- చెక్కు, ఫతేనగర్ కి చెందిన షేక్ సలీంకి 60,000, బోయిన్పల్లి చెందిన భరతమా 47,500 కి చెక్కు, ఫతేనగర్ కి చెందిన రాజన్న కి 60,000/మంజూరైనవి. ఇట్టి చెక్కులను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 4,58,500/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి,లక్ష్మయ్య, ప్రకాష్ ముదిరాజ్, రమేష్, చున్నుపాష,కుక్కల రమేష్ , ఆయాజ్, అస్లాం, వరాహల స్వామి, మద్దూరి రాము, బాల నరసింహ, భరత్, మధు ,రాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సమస్యల పరిస్కారం చేయాలి

### వర్షానికి వడ్లు తడిసి మొలకెత్తిన జాడ లేని సొసైటీ అధికారులు.
### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే17 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని చౌటకూర్ మండల పరిధిలో గల శివంపేటలో (సిపిఎం) పార్టీ ఆధ్వర్యంలో చౌటకుర్ మండలం శివంపేట సొసైటీ ముందు రైతుల ధర్నా సంఘటన స్థలానికి వచ్చిన చౌటకురు ఎమ్మార్వో, ఏవో సొసైటీ సెక్రటరీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ, రెండు రోజుల్లో ధాన్యం ఖాళీ పూర్తి చేస్తామని హామీతో ధర్నా విరమణ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు, ఆందోల్ డివిజన్ సెక్రెటరీ డి, విద్యాసాగర్, ఏరియా కమిటీ సభ్యులు కృష్ణ, నాగభూషణం,మల్లారెడ్డి,విటల్, జైపాల్ రెడ్డి, రాజేందర్,కృష్ణ, భూమయ్యా,రైతులు తదితరులు పాల్గొన్నారు....

## అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 17** :మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేటలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల-జూనియర్ కళాశాల లలో మౌళిక సదుపాయాలు సమకూర్చేందుకు అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి జిల్లా ఇంటర్మీడియట్, విద్యాశాఖల అధికారులు, సంబంధిత ప్రిన్సిపాళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల-జూనియర్ కళాశాల లలో విద్యార్థులకు అవసరైమన మేరకు సదుపాయాలు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నూతన భవన నిర్మాణం చేపట్టి ఫర్నీచర్,ల్యాబ్ పరికరాలు,భోధన సామాగ్రి ఇతర అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం పాత భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలో 126 మంది, జూనియర్ కళాశాలలో 320 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు.ఉపాధ్యాయులు, అధ్యాపకులు చిత్తశుద్ధితో పని చేయాలని, విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఫర్నీచర్ సంబంధిత సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల నగరం పాలక సంస్థలోని వ్యాపార ప్రాంతాల రహదారుల సుందరీకరణకు 78 కోట్ల రూపాయల మంజూరు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 17** : మంచిర్యాల నగర పాలక సంస్థలోని వ్యాపార ప్రాంతాల రహదారుల సుందరీకరణకు 78 కోట్ల రూపాయలు మంజూరైన ట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు.శనివారం వ్యాపారస్తులతో కలిసి మార్కెట్ చౌరస్తా లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.మార్కెట్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్, వాటర్ ట్యాన్క్,వెంకటేశ్వర టాకీస్,శ్రీ విశ్వనాథ ఆలయం,కాలేజ్ రోడ్ల లలో సుందరీకరణకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రహదారుల విస్తరణ,భూగర్భ మురికి కాలువలు,ఫుట్ పాత్ నిర్మాణ పనులను జూన్ మాసంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఆలయం దుకాణాల సముదాయంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలను తొలగిస్తామన్నారు. తన ఇంటి ముందు నుంచి టూ టౌన్ అనుసంధానంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం రెండు నెలలలో చేపట్టనున్నట్లు వెల్లడించారు. 2027 లోపు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తానని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో పేద వారికి ఆధునిక వైద్య సేవలు అందిస్థానని భరోసా ఇచ్చారు.

వారంలో ఐ టీ పార్కు

వెంపల్లిలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాట్ల ప్రక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.లే అవుట్,భూమి కేటాయింపు ఎలా అనే అంశాలపై నిర్ణయం తీసుకుని సకల సౌకర్యాలతో వ్యాపారస్తులకు భూమి విక్రయించడం జరుగుతుందని అన్నారు.ఐటీ పార్కులో తాను కూడా అందులో కోడి గుడ్ల ఎగుమతి,మామిడి ఇతర పండ్లు నిలువ చేసే కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయన్నట్లు చెప్పారు.ముల్కల్ల నుంచి గోదావరి నదిపై వంతెన నిర్మాణం ప్రక్రియ జరుగుతోందని, అలాగే ఐటీ పార్కుకు అనుసంధానం గా బసంత్ నగర్ వద్ద విమానాశ్రయం ఏర్పాటు కు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని తెలిపారు.45 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపర్చడం వల్ల విద్యార్థుల సంఖ్య 4,800 మందికి పెరిగిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన నిర్ణయం నచ్చడంతో రాష్ట్రంలోని పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు పూనుకున్నారని తెలిపారు. అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అభివృద్ధి విషయంలో ఎవరు చర్చకు వచ్చిన లెక్కలతో సహా వివరించడానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు. బీఆరెస్ లా జీఓ లు తీసుకువచ్చి పాలాభిషేఖం చేయడం లేదని పక్కాగా నిధులు తీసుకువస్తున్నానని తెలిపారు.వచ్చే శాసనసభ ఎన్నికల ఏడాది ముందు అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల్లో మమేకం అవుతానని తెలిపారు.స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాల్సి ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఆరు వేల మందికి రాజీవ్ యువ శక్తి పథకం అందిస్తానని హామీ ఇచ్చారు.


# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా ఇసుక రిచ్ ప్రారంభోత్సవం





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే17 :** మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని(నస్పూర్ మున్సిపాలిటీ)లో తాళ్ళపెల్లి గ్రామంలో ఇసుక రిచ్ ను ప్రారంభించిన మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,సంబంధిత అధికారులు.ఈ కార్యక్రమంలో తాజీ మాజీ ప్రజాప్రతి నిధులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

# ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.4636/CMRF-LOC/2025, Dated:07-05-2025

To
The Director,
M/s GANDHI MEDICAL COLLEGE & HOSPITAL, SECUNDERABAD.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s GANDHI MEDICAL COLLEGE & HOSPITAL, SECUNDERABAD towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:24-04-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Kum. T. Soumya, C/O Sri. T. Nagaraju, 6-1-79, SHUBHASH NAGAR, VEMULAWADA,KARIMNAGAR. to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**3,50,000/-**(**Rupees Three Lakh Fifty Thousand Only**) to undergo ANY OTHER LIFE THREATENING CONDITION.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Kum. T. Soumya,
C/O Sri. T. Nagaraju,
6-1-79, SHUBHASH NAGAR,
VEMULAWADA,KARIMNAGAR.

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన టి. సౌమ్య అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం గా వెంటనే వైద్య ఖర్చులకు 3,50,000/- రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సౌమ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రానికి శనివారం రోజున భక్తజనం పోటెత్తినారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి దర్శనానికి తండోపతండాలుగా తరలివచ్చారు. కళ్యాణకట్ట, ధర్మగుండం, ఆలయ పరిసరాలు, క్యూలైన్ల ప్రాంతాలలో రాజన్న భక్తులతో కిక్కిరిసిపోయాయి. రాజన్న ఆలయ ధర్మగుండంలోని నీటిని తోడేసి శుద్ధ జలం నింపుతుండడంతో, భక్తులు తుంపర్ల స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తుల స్వామి వారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కులను భక్తులు కుటుంబ సమేతంగా చెల్లించుకున్నారు. పరివార దేవతలను దర్శించుకుని తరించారు. పలువురు భక్తులు నిలువెత్తు బంగారం ( బెల్లం) స్వామి వారికి సమర్పించారు. వేములవాడ పట్టణంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాతావరణం కాస్త చల్లబడటంతో భక్తులలో ఉల్లాసం కనిపించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు. రాజన్న అనుబంధ ఆలయాలైన భీమేశ్వరాలయం, బద్ది పోచమ్మ అమ్మవారిని భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## ఇందిరా సౌర గిరి జలా వికాసం పథకము అవగాహన సదస్సు నిర్వహించిన ములుగు జిల్లా కలెక్టరు చైర్మన్ మరియు ప్రాజెక్టు అధికారి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 17 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన "ఇందిరా సౌర గిరి జలా వికాసం"పథకము వ్యవసాయ బోర్లు మంజూరు విషయములో జిల్లాలోని (13) డిపార్టుమెంట్ల తో ఈ రోజు జిల్లా కలెక్టరు కార్యాలయము లో జిల్లా కలెక్టరు చైర్మన్ మరియు ప్రాజెక్టు అధికారి,ఐ టి డి ఏ, ఏటూరునాగారం మెంబర్ కన్వీనర్ గారలు సమావేశమై జిల్లాలోని గిరిజనులకు జారి చేసిన పోడు లబ్దిదారులకు నీటి వసతి కొరకు ప్రతి ఒక్క యూనిట్ కు రెండున్నర ఎకరాల చొ,,న భూమి కలిగి ఉండాలి, లబ్ది దారునకు నిబంధనల ప్రకారము తక్కువ ఉన్న యెడల ప్రక్క రైతు భూమిని కలుపుకొని యూనిటు గా పరిగణి%ూ%చాలి ఇట్టి ప్రణాళిక (5) సం,,ము ల వరకు 2025 నుండి 2029-30 వరకు ఉంటుంది, ములుగు జిల్లా మొదటి సం,,ము 525 మంది లబ్దిదారులు వి,, 1516 ఎకరాలు టార్గెట్ ఇచ్చినారు. ఇట్టి సమావేశములో, ట్రైబల్ వెల్ఫేర్, ఫారెస్టు, డి,ఆర్ డి ఓ, డి డి ట్రైబల్ వెల్ఫేర్, జిల్లా గ్రౌండ్ వాటర్, ఎలక్ట్రికల్ డిస్కం, టిజి రెడ్కో, జిల్లా పంచాయతి, రవాణ శాఖ, ఉద్యాన వనము, వ్యవసాయము, ఆర్ డబ్లు ఎస్ , మొదలగు శాఖల అధికారులు పాల్గొన్నారు ఇట్టి పథకమును అందరు అధికారులు ప్రత్యేఖ శ్రద్ధ తీసుకొని విజయవంతము చేయుటకు ఆదేశములు జారిచేసినారు

# వేములవాడ నంది కమాన్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లోని దర్భంగా పర్యటనలో పోలీసులు అడ్డుకోవడం తోపాటు ఆయనపై రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ వేములవాడ అర్బన్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ మరియు నితీష్ కుమార్ లు రాహుల్ గాంధీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణను చూసి ఎంతగా షాక్ అయ్యారో, రాహుల్ గాంధీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణకు ఈ సంఘటన నిదర్శనం అన్నారు. దర్భంగా పోలీసులు రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వచ్చిన నివేదికలు వారి పాలిత రాష్ట్రాలలో బిజెపి - ఎన్డీఏ రాజకీయ ప్రతీకారం కొనసాగుతుందని రుజువు చేస్తున్నాయి అన్నారు. ఎన్ డి ఏ తీరును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు వేములవాడ పట్టణంలోని నంది కమాన్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగం మురళి, లావుడియా శేఖర్, వేములవాడ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొమ్మ తిరుపతి, రూరల్ మండల అధ్యక్షులు రోమాల ప్రవీణ్, సోషల్ మీడియా వారియర్ పాకాల వినయ్ గౌడ్, షేక్ ఇర్ఫాన్, జాన్, గుండెల్లి నరేష్, రోహిత్, వినయ్, నార్ల సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా సింగూర్ ఎడమ కాలువ పనులు

### సింగూరు ఎడమ కాలువ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే
### చేయితో లేపితే విరిగిన లైనింగ్ బెడ్
### వర్షానికి కొట్టుకుపోయే విధంగా పనులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి(మే17 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా, సింగూర్ ప్రాజెక్ట్, సింగూరు ఎడమ కాలువ పనులను, గత తొమ్మిది మాసాలుగా, కాల్వపనులను చేపట్టామంటూ, మూడు పంటలకు నీళ్లు ఎగ్గొట్టిన మంత్రి, దామోదర్ రాజనర్సింహ, కాల్వపనుల్లో అవినీతికి పాల్పడుతున్నారని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆరోపించారు, జంగల్ కటింగ్ చేసి, అక్కడక్కడ మట్టి దిబ్బలను లెవెల్ చేసిన కాంట్రాక్టర్, లైనింగ్ ను గట్టిపరిచే బెడ్డును, నాసిరకంగా వేశారని ఆయన ఆరోపించారు, సింగూరు ఎడమ కాలువ పనులను పరిశీలించిన ఆయన, అక్కడ జరుగుతున్న పనిని చూసి ఆశ్చర్యపోయారు, కాలువ లైనింగ్ లో వేసిన బెడ్డును, చేయితో లేపగా, అమాంతం లేచి వచ్చి విరిగిపోయింది, దీంతో నాశరకం పనులతో కాలువ నిర్మాణం పనులను పూర్తి చేయడానికి, కుట్ర చేస్తున్నారని అనుమానాలు బలపడుతున్నాయాని క్రాంతి కిరణ్ ఆరోపించారు, ఇప్పటికే వంద శాతం పనులు పూర్తి చేయకుండానే, బిల్లులు పొందారని, గతంలోనే క్రాంతి కిరణ్ ఆరోపించగా, ఈ పనులను కూడా తూతు మంత్రంగా చేసి 150 కోట్లు మింగే ప్రయత్నం జరుగుతున్నట్టు కనిపిస్తుందని ఆయన తాజాగా ఆరోపించారు, 9, మాసాలుగా జరుగుతున్న పనులపై, వెంటనే విచారణ చేపట్టి, ఎంత మేర పనులు జరిగాయి, ఎంత నిధులు మంజూరు అయినాయి, పూర్తి వివరాలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు, మంత్రి బినామీలతోనే పనులు చూపిస్తున్నారని, జరిగిన పనులపై పూర్తి విచారణ చేపట్టి, అవినీతికి పాల్పడ్డ అధికారులపై, కాంట్రాక్టర్ పై, చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేకుంటే అవినీతితో జరుగుతున్న, నాసిరకం సింగూర్ కాలువ పనులను, అడ్డుకోవాల్సి వస్తుందంటూ హెచ్చరించారు, ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, పుల్కల్ మండల మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ సిద్దయ్య, మహేష్,మాణిక్ రెడ్డి, శివకాంతం, ఉన్నారు....

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాబలం ప్రతినిధి ములుగు జిల్లా మే 17 :**ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.


శనివారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తో కలసి నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తాగునీటి వసతి, విద్యుత్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశ్నపత్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఓపెన్ చేసి ఎలాంటి పొరపాటు జరగకుండా చూడాలని అన్నారు. ఫ్లయింగ్ స్కా ర్డ్స్ , సిట్టింగ్ స్కార్డ్స్, ఏర్పరిచి పర్యవేక్షణ చేయాలని, అందరు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డి. చంద్రకళ డి ఐ ఈ ఓ, ఎన్. వీరేందర్, డి ఇ సి -%×%5. బి.శ్రీనివాస్ డి ఇ సి %-××,% చంద్రశేఖర్, డీఎం %డ% ఎచ్ ఓ, నాగేశ్వర రావు, డి ఇ, టీ జి ఎన్ పి డి సి ఎల్%స%. సురేష్, సి ఐ, దయానంద్, ఇన్స్పెక్టర్ పోస్టల్ డిపార్ట్మెంట్. ఆయ సంబందిత అధికారులు పాల్గొన్నారు

# ఆటపాటలతో అలరిస్తున్న చిన్నారులు

కౌతాళం మండల కేంద్రం లో గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్లో ఆటపాటలతో చిన్నారులు అలరిస్తూ పుస్తకాలు చదువుతున్నారని గ్రంథాలయ అధికారి మధులిన తెలిపారు.శనివారం వారు మాట్లాడారు. వేసవి సెలవుల్లో చిన్నారులకు గ్రంథాలయాలు, వాటి ప్రాముఖ్యత తెలుపుతూ విద్యార్థుల చేత కథలు చెప్పించడం, పుస్తక పఠనం చేయించడం, విద్యార్థులచే పద్యాలు చెప్పిస్తూ ఆట పాటలతో పాటు క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయంలో ఈ సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ జూన్ 6 వరకు ఉంటుందని, విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. : చిత్రలేఖనం ద్వారా విద్యార్థుల్లో మేధో శక్తి పెరుగుతుందని గ్రంథాలయ అధికారిని మధులీన పేర్కొన్నారు. సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి, విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆమె తెలి పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.

# క్రీడా కారునికి సత్కారం



**కరీంనగర్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి 17 మే 2025**బాల్ బ్యాడ్మింటన్ క్రీడ దినదినాభి వృద్ధి చెందుతుందని తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బంగారు స్వామి రీనీహ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సార్వత్రిక కార్యదర్శి వి.వి. రమణ, ఉపాధ్యక్షుడు డి.దుర్గయ్యలు తెలుపుతూ ఈ క్రీడకు చేసిన అమూల్యమైన సేవలను అందించి తర తరాలకు ప్రేరణగా ముందుకు కోనసాగించిన ఫెడరేషన్ ఇండియా ప్రధాన సలహాదారు, కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాల విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ విభాగం పోలీస్ సూపరింటెండెంట్ ఏం.శ్రీనివాస్ రావును కరీంనగర్లో సాదరంగా సగౌరవముగా శుక్రవారం రోజున సత్కరించే గౌరవం లభించిందనీ బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడా కారుడు బంగారు రాజయ్య తెలియ జేసినారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సమస్యల పరిస్కారం చేయాలి

**వర్షానికి వడ్లు తడిసి మొలకెత్తిన జాడ లేని సొసైటీ అధికారులు.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే17 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని చౌటకూర్ మండల పరిధిలో గల శివంపేటలో, (సిపిఎం) పార్టీ ఆధ్వర్యంలో చౌటకుర్ మండలం శివంపేట సొసైటీ ముందు, రైతుల ధర్నా, విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వచ్చిన చౌటకురు ఎమ్మార్వో, ఏవో, సొసైటీ సెక్రటరీ, సమస్యలు పరిష్కరిస్తామని హామీ, రెండు రోజుల్లో ధాన్యం పూర్తిగ ఖాళీ చేయిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమణ, ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు, ఆందోల్ డివిజన్ సెక్రెటరీ డి, విద్యాసాగర్, ఏరియా కమిటీ సభ్యులు కృష్ణ,నాగభూషణం, మల్లారెడ్డి,విటల్ జైపాల్ రెడ్డి రాజేందర్ కృష్ణ భూమయ్యా రైతులు తదితరులు పాల్గొన్నారు....




## వేములవాడలో ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ. ఆపరేషన్ సింధూర్ తో భారత శక్తి ప్రపంచానికి చాటి చెప్పింది.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భారత రక్షణ శక్తిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా ముగియడంతో దేశవ్యాప్తంగా, దేశభక్తి పరవశం నెలకొంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలో జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ ) ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా బద్ది పోచమ్మ ఆలయం మీదుగా సాగి రాజన్న ఆలయ ప్రధాన ద్వారం ముందు ముగిసింది. ఈ తిరంగా ర్యాలీలో వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, నర్సులు, లయన్స్ క్లబ్ సభ్యులు, న్యాయవాదులు, ఆవోపా, మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తునఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరంగా ర్యాలీలో పాల్గొన్న వ్యక్తుల చేతులలో భారత జాతీయ పతాకాలు చేత పట్టి, వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ, జై జవాన్, జై కిసాన్, అంటూ నినాదాలతో పట్టణ ప్రధాన రహదారులు దద్దరిల్లినాయి.

ఈ సందర్భంగా వేములవాడ వైద్యులు మాట్లాడుతూ భారత సైన్యం చూపించిన సాహసం, సమర్థత దేశాన్ని గర్వపడేలా చేసిందని, దీనిని అభినందిస్తూ ఈ ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో భారతజాతి కీర్తి కిరీటాన్ని ప్రపంచానికి చాటిందని వారన్నారు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికులకు వందనం చెప్పే కార్యక్రమంతో ఈ ర్యాలీ ముగిసింది.

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ ఐఎంఏ ప్రెసిడెంట్, డాక్టర్ చీ కోటి సంతోష్ కుమార్ ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ అభినయ్ ఐఎంఎస్ సెక్రటరీ, డాక్టర్ పద్మలత ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎఫ్ ఓ జి ఎస్ ఐ చైర్మన్, సీనియర్ వైద్యులు డాక్టర్ మనోహర్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ అనిల్, డాక్టర్ సంతోష్ చారి, డాక్టర్ సంధ్య, డాక్టర్ తిరుపతి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సింధు, డాక్టర్ మహేందర్, డాక్టర్ వర్షా రెడ్డి, డాక్టర్ రాజేందర్, డాక్టర్ కీర్తి ప్రియ, డాక్టర్ సంధ్య, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్, శ్రీనివాస్ అవోపా ప్రెసిడెంట్, మహేష్ అడ్వకేట్, కిషోర్ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్, కటకం జనార్ధన్, నిమ్మ శెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు, అక్కడికక్కడే ఒకరి మృతి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ నంది కమాన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, యూటర్న్ తీసుకుంటున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన తిరుపతి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనదారుడు యూటర్న్ తీసుకునే సమయంలో వెనుక నుండి వస్తున్న ఆర్టీసీ బస్సును గమనించకపోవడంతో ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సంఘటన స్థలానికి వేములవాడ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మే 17**జమ్మికుంట పట్టణ సిఐ గా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ ను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,మారపల్లి బిక్షపతి, దేశిని రాధ సధానందం, ఎలగంతుల సరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, పొనగంటి సారంగం, కుదాడి రాజయ్య, గుల్లి పూలమ్మ మొగిలి, దిడ్డి రామ్మోహన్, రవి కంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి మే 17 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా వైరా మండలం అష్ట గుర్తి గ్రామానికి చెందిన చిత్తారు నాగేశ్వరరావు - రమాదేవి ల కూతురు అఖిల - పుల్లారావు ( నెమలి గ్రామానికి చెందిన తెల్లబోయిన రామకృష్ణ కృష్ణ కుమారిల కుమారుడు )ల కు జరుగు వివాహ ప్రధానం కార్యక్రమానికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చక్కని దాంపత్యంతో జీవించాలని ఆశీర్వదించారు. అక్కడకు చేరిన కొంతమంది యాదవులు చేసిన చర్చలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న మన యాదవులకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని, కురుమ యాదవులు ప్రమాదవశాత్తు మరణిస్తే, తోటి సోదర గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్యశాఖ కార్మికులు కు ఇచ్చినట్లుగా మన యాదవులకు కూడా ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ఇవన్నీ కూడా మనమంతా ఐక్యంగా ఉంటేనే సాధించుకుంటామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తారు కృష్ణ, చిత్తారు వీరభద్రం, చిత్తారు విశ్వనాథం, చిత్తారు చిన్న వెంకటేశం గంగదేవుల నరేష్, చిత్తారు నవీన్, శీలం పుల్లయ్య మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

## ప్రజలు రాజిరెడ్డి సంతాప సభను నిర్వహించడం గర్వకారణం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం మే 17:**ప్రజలు స్వర్గీయ బండారి రాజరెడ్డి సంతాప సభలను ప్రజల ముందుకువచ్చి నిర్వహించడం గర్వకారణంగా ఉందని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొనియాడారు. శనివారం నాచారం వి ఎస్ టి పార్క్ వద్ద రాజిరెడ్డి సంతాప సభను నిర్వహించారు. వి ఎస్ టి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఎస్ ఎస్ ఎస్ యువ సేన అధ్యక్షులు మామిడాల సంతోష్ రెడ్డి ఆద్వర్యంలో జరిగిన సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ నల్లా రాధాకృష్ణ సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, గౌరవ అతిధిగా సాయిజెన్ శేఖర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహకులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ వి ఎస్ టి కాలనీ పార్కును ప్లాట్లు చేసి ఇండ్లు కట్టాలని చూస్తే రాజిరెడ్డి కాపాడి పార్కును అభివృద్ధి చేసారని కొనియాడారు. అందుకు గాను ఈ పార్క్ కు బండారి రాజిరెడ్డి వి ఎస్ టి కాలనీ పార్క్ గా నామకరణం చేయాలని విజ్ఞప్తి చేసారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ టి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నాచారం డివిజన్ జేఏసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com